వాస్తవాలు పలుకు DD9

TGTEL/26/A2635

వార్త

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 06 | సంచిక: 142 | 03-10-2026 | శనివారం | పేజీలు: 10 | వెల: 3/-



రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం

- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్
- మదనపల్లెలో ఉద్యానహబ్, ఐఎస్ఏకు శంకుస్థాపన
- కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్
- రైతులకు కిసాన్ క్రెడిట్ ద్వారా పంట రుణాలు
- యూరియా కొరతలేకుండా చర్యలుతీసుకుంటున్నామని వెల్లడి
- యూరియా బ్యాగ్ రూ.300 కంటే ఎక్కువకు విక్రయించొద్దని ఆదేశాలు
- గ్రామాల్లో గోబర్ధన్ స్కీమ్‌తో బయోగ్యాస్ ఉత్పత్తి



కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసే కుట్రలు

- కళ్యాణలక్ష్మి పథకానికి 12 ఏళ్లు పూర్తి
- కేసీఆర్ మానవీయ పాలనకు నిదర్శనం: కేటీఆర్
- గిరిజన తండాలో ఘటనతో పథకానికి ప్రేరణ
- పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.1,00,116 సాయం
- 16.78 లక్షల పేద కుటుంబాలకు లబ్ధి
- తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించింది: కేటీఆర్
- బాల్య వివాహాల తగ్గింపులోనూ కీలక పాత్ర
- కళ్యాణలక్ష్మిని కాంగ్రెస్ నీరుగారుస్తోందని ఆరోపణ
- పథకం రద్దుకు కుట్రలు జరుగుతున్నాయంటూ విమర్శలు
- తులం బంగారం హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్న



కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్న ప్రజలు


- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి
- గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడికి నివాళులు
- జమ్మికుంట గాంధీచౌక్‌లో విగ్రహానికి పూలమాల
- వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారన్న బండి
- గాంధీ అసలైన వారసుడు మోదీ, బీజేపీ అని వ్యాఖ్య
- కాంగ్రెస్‌పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు

తెలంగాణలో ఆటో ఛార్జీల పెంపు..

ఇక మీటర్ లెక్క ఇదే!



- తొలి 1.6 కిలోమీటర్లకు రూ.30 కనీస ఛార్జీ
- ఆ తర్వాత కిలోమీటరుకు రూ.14 చొప్పున వసూలు
- రాత్రి వేళల్లో 1.5 రెట్లు అదనపు ఛార్జీ
- డిజిటల్ మీటర్ల రీసెట్టింగ్‌పై కొత్త నిబంధనలు



దేశం, ధర్మం వేర్వేరు కాదు

- ప్రపంచానికి భారత్ దిశానిర్దేశం చేస్తోంది
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్
- ముంబయిలో యువజన సంస్థ కార్యక్రమంలో ప్రసంగం
- శాంతి, శ్రేయస్సు దిశగా భారత్ మార్గం చూపించిందని వ్యాఖ్య
- ప్రపంచ సవాళ్ల పరిష్కారంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని వెల్లడి
- అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య వైరుధ్యాలపై ప్రస్తావన
- వ్యక్తిగత స్వేచ్ఛ పెరిగేకొద్దీ కుటుంబాలు పిచ్చిన్నమవుతున్నాయని వ్యాఖ్య
- మత విశ్వాసాలు, సంఘర్షణల మధ్య ప్రపంచం ఇబ్బందులు
- వేదాలు, ఉపనిషత్తులు, రామాయణ, మహాభారతాలను ప్రస్తావించిన భాగవత్
- ఏ దేశంపై దాడి చేయకుండా భారత్ శాంతి మార్గంలో సాగిందని వెల్లడి

న్యూఢిల్లీ, (డీడీ9వార్త):
ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారం చూపే శక్తి భారత్‌కు ఉందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. శాంతి, శ్రేయస్సు దిశగా భారత్ ప్రపంచానికి మార్గం చూపించిందని పేర్కొన్నారు. ముంబయిలో ఓ యువజన సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రపంచం ఎదుర్కొంటున్న వైరుధ్యాలు ప్రస్తుతం ప్రపంచ దేశాలు అనేక వైరుధ్యాలతో సతమతమవుతున్నాయని ..మిగతా 2లో



హనుమాన్ చాలీసా చదివి ధైర్యం తెచ్చుకున్నా

- ప్రధాని మోదీతో కెప్టెన్ మచ్చర్ భావోద్వేగ సంభాషణ
- ఆసుపత్రి నుంచే మోదీతో వీడియో కాల్‌లో మాట్లాడిన కెప్టెన్
- మచ్చర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ప్రధాని
- కాక్‌పిట్‌లో ఎదురైన పరిస్థితిని మోదీకి వివరించిన పైలట్
- గాయపడినా కాక్‌పిట్ తలుపు తెరిచిన మచ్చర్
- ప్రయాణికుల ప్రాణాలు కాపాడేందుకు చివరి వరకు పోరాటం
- 174 మంది ఉన్న విమానం సురక్షితంగా ల్యాండింగ్
- హనుమాన్ చాలీసా జపిస్తూ ధైర్యంగా ఉన్నానన్న కెప్టెన్
- 'నేను లేవకపోతే అందరూ చనిపోయేవారు' అని వెల్లడి
- మచ్చర్ ధైర్యసాహసాలను ప్రశంసించిన మోదీ
- గతంలో మచ్చర్ కుటుంబ సభ్యులతోనూ మాట్లాడిన ప్రధాని

హైదరాబాద్, (డీడీ9వార్త):
ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో జరిగిన హింసాత్మక ఘటనలో గాయపడిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. యూఏఈలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మచ్చర్‌తో శుక్రవారం వీడియో కాల్ నిర్వహించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాక్‌పిట్‌లో ఎదురైన తీవ్ర పరిస్థితులను కెప్టెన్ మచ్చర్ ప్రధానికి వివరించారు.

'మీ ధైర్యం ఎంతోమందికి స్ఫూర్తి'
కష్టసమయంలో మచ్చర్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తిని మోదీ ప్రశంసించారు. ప్రయాణికుల భద్రత మిగతా 2 లో..

డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్



హైదరాబాద్, (డీడీ9వార్త):
తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం చేపట్టిన బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అన్ని సెంట్రల్ కిచెన్లను ఒకేసారి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని దీర్ఘకాలం కొనసాగించే కార్యక్రమంగా పరిగణించి అత్యంత జాగ్రత్తగా అమలు చేయాలని సూచించారు.

సీఎంతో హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధుల భేటీ
శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరే కృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ లాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకున్నాయి. ఈ సంస్థల సహకారంతో నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లాల్లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్లను ఏర్పాటు చేయనున్నారు.

నాగర్‌కర్నూల్ కిచెన్‌కు రూ.5.17 కోట్లు
నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ మిగతా 2 లో..

- సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన
- నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశం
- డిసెంబర్ 9న ఒకేసారి కిచెన్ల ప్రారంభం
- హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో సీఎం సమావేశం
- నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లో ఆధునిక కమ్యూనిటీ కిచెన్లు
- నాగర్‌కర్నూల్ కిచెన్‌కు రూ.5.17 కోట్ల విరాళం
- వికారాబాద్ కిచెన్‌కు రూ.4 కోట్ల ఆర్థిక సహాయం
- విద్యార్థుల శారీరక, విద్యా పురోగతిపై ట్రాక్ రికార్డు
- ఆహారంలోని క్యాలరీల లెక్కింపునకు యాప్‌లు

హైదరాబాద్‌లో మెట్రో -ఆర్టీసీ కామన్ పాస్..

- ప్రజాభవన్‌లో కామన్ పాస్‌ను ఆవిష్కరించిన భట్టి విక్రమార్క
- కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్, వివేక్, అజారుద్దీన్
- సీఎంతో కలిపి 15 మంది మంత్రులకు వన్ డే పాస్‌లు
- మంత్రుల కోసం కామన్ పాస్‌లు కొనుగోలు చేసిన భట్టి
- శనివారం బేగంపేట నుంచి మంత్రుల మెట్రో ప్రయాణం
- ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతమే లక్ష్యం
- ఆర్టీసీ, మెట్రో, ఆటో సేవల అనుసంధానానికి చర్యలు
- హైదరాబాద్‌లో రూ.52 వేల కోట్ల అభివృద్ధి పనులు
- ఫేజ్-2లో రూ.38 వేల కోట్లతో మెట్రో పనులు
- మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం


హైదరాబాద్, (డీడీ9వార్త):
హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థలో మరో కీలక సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఒకే కామన్ పాస్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మెట్రో -ఆర్టీసీ కామన్ పాస్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కామన్ పాస్ ప్రారంభోత్సవంలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిపి 15 మంది మంత్రుల కోసం వన్ డే ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్‌లను కొనుగోలు చేశారు. శనివారం ఉదయం 10 గంటలకు మిగతా 2 లో..



ఖైరతాబాద్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌దే విజయం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీమా
- సిట్టింగ్ స్థానాల్లో సింపతీ లేకుండానే గెలిచామన్న మంత్రి
- డిసెంబర్ నాటికి హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై బ్లాక్‌స్పాట్ల పనులు పూర్తి
- ఎస్ఎల్‌బీసీలో 600 మీటర్ల పనులు పూర్తి చేశామని వెల్లడి
- జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేస్తామని ప్రకటన
- అమెరికా వెళ్లినంత మాత్రాన అందరూ సంపన్నులు కాలేరని వ్యాఖ్య
- కేటీఆర్ సంపన్నుడని ఆయనే ఒప్పుకున్నారని మంత్రి వ్యాఖ్య
- కేటీఆర్‌కు వందల ఎకరాలు, ఫాంహౌస్‌లు ఉన్నాయని ఆరోపణ
- రైతులకు ఎకరాకు రూ.లక్ష చొప్పున సాయం చేయాలని డిమాండ్



హైదరాబాద్, (డీడీ9వార్త):
ఖైరతాబాద్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఏబీఎన్ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. సిట్టింగ్ స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మరణించిన సందర్భాల్లోనూ సింపతీ లేకుండా మిగతా 2లో..

కొడంగల్‌లో బీఆర్ఎస్ భారీ సభ

- రేవంత్ రెడ్డికి చెమటలు పట్టిస్తాం
- మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్
- సిరిసిల్లలో సీఎం బలప్రదర్శన
- చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్న
- సిరిసిల్ల సభతో రేవంత్‌కు మైలేజ్ కంటే నష్టమే ఎక్కువని వ్యాఖ్య
- సిద్దిపేట సభ తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ
- కొడంగల్ సభతో సీఎంకు చెమటలు పడతాయని వ్యాఖ్య
- ఖైరతాబాద్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా
- పార్టీలు మారినందుకు దానం నాగేందర్‌పై ఓటర్ల ఆగ్రహం
- గతంలో ఓటు వేయని వారు ఈసారి కసితో ఓటేస్తారని వ్యాఖ్య
- డబ్బులు ఇచ్చినా కాంగ్రెస్‌కు ఓటు వేయరని వ్యాఖ్య

హైదరాబాద్, (డీడీ9వార్త):
కొడంగల్‌లో బీఆర్ఎస్ నిర్వహించనున్న సభతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయంగా గట్టి మిగతా 2లో..



బీజేపీలో చేరిన పలువురు సీరియల్ ఆర్టిస్టులు

- బీజేపీ కార్యాలయంలో చేరికల కార్యక్రమం
- టీవీ ఆర్టిస్ట్ స్వర్ణలతకు పార్టీ కండువా
- పలువురు సీరియల్ ఆర్టిస్టులకు ఆహ్వానం
- రాంచందర్ రావు సమక్షంలో చేరికలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి విమర్శలు
- అక్రమ సంపాదనపై రెండు పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని వ్యాఖ్య
- బీఆర్ఎస్ అవినీతి చిట్టా ఏమైందని ప్రశ్న
- వెయ్యి రోజుల్లైనా ఒక్కరినీ జైలుకు పంపలేదని విమర్శ
- రైతులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్
- బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీగా ఎదుగుతోందన్న రాంచందర్ రావు

హైదరాబాద్, (డీడీ9వార్త):
నగరంలోని బీజేపీ కార్యాలయంలో పలువురు సీరియల్ ఆర్టిస్టులు ఆ పార్టీలో చేరారు. టీవీ ఆర్టిస్ట్ వేములపల్లి స్వర్ణలతతో పాటు పలువురు కళాకారులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు. అక్రమ సంపాదన విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు మిగతా 2 లో..



దేశం, ధర్మం వేర్వేరు కాదు

మొదటిపేజీ తరువాయి

భాగవత్ అన్నారు. అభివృద్ధి పెరిగే కొద్దీ పర్యావరణం దెబ్బతింటోందని చెప్పారు. మరోవైపు పర్యావరణాన్ని కాపాడే ప్రయత్నాల్లో అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.

వ్యక్తిగత స్వేచ్ఛ, కుటుంబ జీవనం మధ్య కూడా వైరుధ్యం కనిపిస్తోందన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛ పెరిగేకొద్దీ కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని వ్యాఖ్యానించారు. మత విశ్వాసాలు, సంఘర్షణల మధ్య ప్రపంచ దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు.

'ఒకదాన్ని వదులుకుని మరోదాన్ని ఎంచుకోలేం'

ప్రపంచంలోని సమస్యలకు ఒకదాన్ని వదులుకుని మరోదాన్ని ఎంచుకోవడం పరిష్కారం కాదని భాగవత్ అన్నారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటినీ సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

భారత్ జ్ఞానం ప్రపంచానికి అవసరం

వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం, మహాభారతం, సాధువుల బోధనల నుంచి భారత్‌కు వచ్చిన జ్ఞానం ప్రపంచానికి అవసరమని భాగవత్ అన్నారు. ప్రస్తుత ప్రపంచ సవాళ్లకు ఈ జ్ఞానం దిశానిర్దేశం చేయగలదని పేర్కొన్నారు.

దేశం, ధర్మం వేర్వేరు కాదు

దేశం, ధర్మం వేర్వేరు కాదని మోహన్ భాగవత్ అన్నారు. దేశాన్ని నిలబెట్టడంలో ధర్మం సహాయపడుతుందని చెప్పారు. దేశం బలహీనపడితే ధర్మానికి కూడా ముప్పు వస్తుందని పేర్కొన్నారు. రెండింటినీ ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

'ఎవరినీ నియంత్రించలేదు'

ఏ దేశంపైనా దాడి చేయకుండా, ఎవరినీ తన నియంత్రణలోకి తీసుకోకుండా భారత్ ఎన్నో ఏళ్లుగా శాంతి, సంతోషాలతో ముందుకు సాగుతోందని భాగవత్ అన్నారు. ప్రపంచానికి శాంతి, శ్రేయస్సు దిశగా భారత్ తన మార్గాన్ని చూపించిందని పేర్కొన్నారు.

కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసే కుట్రలు

- **కళ్యాణలక్ష్మి పథకానికి 12 ఏళ్లు పూర్తి**
- **కేసీఆర్ మానవీయ పాలనకు నిదర్శనం: కేటీఆర్**
- **గిరిజన తండాలో ఘటనతో పథకానికి ప్రేరణ**
- **పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.1,00,116 సాయం**
- **16.78 లక్షల పేద కుటుంబాలకు లబ్ధి**
- **తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించింది: కేటీఆర్**
- **బాల్య వివాహాల తగ్గింపులోనూ కీలక పాత్ర**
- **కళ్యాణలక్ష్మిని కాంగ్రెస్ నీరుగారుస్తోందని ఆరోపణ**
- **పథకం రద్దుకు కుట్రలు జరుగుతున్నాయంటూ విమర్శలు**
- **తులం బంగారం హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్న**

హైదరాబాద్, (డీడీ9వార్త):

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మానవీయ పాలనకు 'కళ్యాణలక్ష్మి' పథకమే నిలువెత్తు నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి పథకం ప్రారంభమై 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ట్వీట్ చేశారు. ఉద్యమ సమయంలో ఒక గిరిజన తండాలో స్వయంగా చూసిన ఒక సంఘటన ప్రేరణగా కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. తెలంగాణలోని లక్షల కుటుంబాలకు ఆడబిడ్డ పెండ్లి సమయంలో కేసీఆర్ మేనమామ లాగా నిలిచారని.. పేద కుటుంబాలకు పెద్ద దిక్కయ్యారన్నారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ. 1,00,116 కానుకగా అందించాలన్న ఆలోచన కేసీఆర్‌కు తప్ప ప్రపంచంలోని ఏ నాయకుడికి రాలేదని కొనియాడారు. ఆడబిడ్డ పెళ్లి సమయంలో తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకం ఉపయోగపడింది. బాల్య వివాహాలను కూడా తగ్గించిందని పేర్కొన్నారు. గత పన్నెండేళ్లలో కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ ద్వారా 16.78 లక్షల పేద కుటుంబాలకు లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పచ్చాక కళ్యాణలక్ష్మి పథకాన్ని నీరుగార్చడమే కాకుండా.. పూర్తిగా రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని.. కళ్యాణలక్ష్మితో పాటు ఇస్తానన్న తులం బంగారం దేవుడెరుగు, అసలు ఈ పథకమే లేకుండా చేసేందుకు రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారని ఆరోపించారు. కళ్యాణలక్ష్మి పథకం అమలులోకి వచ్చి ఈ రోజుతో 12 ఏళ్ళు నిండిన శుభ సమయాన... లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఖైరతాబాద్ ఉపఎన్నికలో
కాంగ్రెస్‌దే విజయం

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని పేర్కొన్నారు. అదే విధంగా ఖైరతాబాద్ ఉపఎన్నికలోనూ కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు. అయితే ఖైరతాబాద్ ఉపఎన్నికకు సంబంధించి ప్రస్తుతం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయలేదు. పెండింగ్‌లో ఉన్న ఎన్నికల పిటిషన్ తేలే వరకు ఉపఎన్నిక నోటిఫికేషన్ ఇవ్వబోమని ఈసీ తెలంగాణ హైకోర్టుకు తెలిపింది.

డిసెంబర్ నాటికి బ్లాక్‌స్పాట్ల పనులు పూర్తి

హైదరాబాద్‌విజయవాడ 65వ జాతీయ రహదారిపై ఉన్న అన్ని బ్లాక్‌స్పాట్లకు సంబంధించిన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రహదారి భద్రతకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.

జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ

ఎస్ఎల్‌బీసీ పనుల్లో ఇప్పటివరకు 600 మీటర్ల మేర పనులు పూర్తి చేశామని మంత్రి తెలిపారు. జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ పనులను పూర్తి చేస్తామని ప్రకటించారు.

అమెరికా వెళ్తే అందరూ సంపన్నులు కాలేరు

అమెరికాలో ఐదేళ్లు ఉద్యోగం చేస్తే మూడు ఫ్లెవ్‌స్టార్ హోటళ్లను కొనుగోలు చేయొచ్చనే విధంగా మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. అమెరికాలో 20 ఏళ్లుగా ఉంటున్నవారు కూడా చిన్న ఇళ్లు కొనలేని పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. అమెరికా వెళ్లినంత మాత్రాన అందరూ సంపన్నులు కాలేరని అన్నారు.

కేటీఆర్ ఆస్తులపై మంత్రి వ్యాఖ్యలు


కేటీఆర్ సంపన్నుడని ఆయనే ఒప్పుకున్నారని కోమటిరెడ్డి పేర్కొన్నారు. కేటీఆర్‌కు పందల ఎకరాల భూములు, ఫాంహౌస్‌లు ఉన్నాయని ఆరోపించారు. కరవు పరిస్థితులు ఉంటే రైతులకు ఎకరాకు రూ.లక్ష చొప్పున సాయం చేయాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ ఆస్తులపై తాజాగా రాజకీయంగా విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి. రేవంత్‌రెడ్డి చేసిన ఆస్తుల ఆరోపణలను కేటీఆర్ ఇప్పటికే ఖండిస్తూ.. తన పెట్టుబడుల వివరాలను 2009 ఎన్నికల అఫిడవిట్‌లోనే వెల్లడించానని చెప్పారు.

రైతులకు సరిపడా విద్యుత్ ఇచ్చాం

రాష్ట్రంలో రైతులకు సరిపడా విద్యుత్ సరఫరా చేశామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం పంటలు కోతకు వచ్చే దశలో ఉన్నాయని చెప్పారు. అవసరమైన సమయంలో పక్క రాష్ట్రం నుంచి యూనిట్‌కు రూ.10 చొప్పున విద్యుత్ కొనుగోలు చేసి సరఫరా చేశామని పేర్కొన్నారు.

వరి సాగు 5 శాతం తగ్గింది

గత సీజన్‌తో పోలిస్తే ఈసారి రాష్ట్రంలో వరి సాగు 5 శాతం తగ్గిందని మంత్రి తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, సాగు విస్తీర్ణం తదితర అంశాలపై రాష్ట్రంలో ప్రస్తుతం చర్చ జరుగుతున్న నేపథ్యంలో కోమటిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వర్షపాతం లోటు, ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా సమీక్ష చేపట్టి, అఖిలపక్ష సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించింది.



డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్

మొదటిపేజీ తరువాయి

కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.5.17 కోట్ల ఆర్థిక సహాయం అందించింది. ఈ మేరకు సంస్థ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈవో అనిల్ బాబు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్‌కు చెక్కును అందజేశారు.

వికారాబాద్‌కు రూ.4 కోట్ల సాయం

వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.4 కోట్ల ఆర్థిక సహాయం అందించింది. సంస్థ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్.. సీఎం చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు చెక్కును అందించారు. నిధులు అందించిన సంస్థల ప్రతినిధులను రేవంత్ రెడ్డి అభినందించారు.

విద్యార్థుల ట్రాక్ రికార్డు నిర్వహించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ట్రాక్ రికార్డును నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. విద్యార్థుల శారీరక ఎదుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహారంలోని పదార్థాల క్యాలరీలను లెక్కించేందుకు యాప్‌లను వినియోగించాలని సూచించారు.

బ్రేక్‌ఫాస్ట్‌తో సమయానికి పాఠశాలకు..

బ్రేక్‌ఫాస్ట్ అందించడం వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలలకు చేరుకునే అవకాశం ఉంటుందని సీఎం అన్నారు. ఆహార నాణ్యత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లోని ఆహారపు అలవాట్లను పరిగణనలోకి తీసుకుని ప్రాంతాల వారీగా బ్రేక్‌ఫాస్ట్‌ను తయారు చేయాలని పేర్కొన్నారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం

సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కిచెన్లలో తయారయ్యే ఆహారం, నాణ్యత, పంపిణీ తదితర అంశాలను పర్యవేక్షించేలా వ్యవస్థను రూపొందించాలని సూచించారు. సెంట్రల్ కిచెన్లను విద్యార్థులు సందర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం

నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్ల నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్లను ఒకేసారి ప్రారంభించాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ఈ కార్యక్రమం జీవితకాలం కొనసాగించే కార్యక్రమంగా ఉండేలా పటిష్ఠ వ్యవస్థను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన పలువురు సీరియల్ ఆర్టిస్టులు

మొదటిపేజీ తరువాయి

ఆరోపణలు చేసుకుంటున్నారని అన్నారు. అయితే ప్రజలు ఏం సంపాదించుకున్నారో ఈ రెండు పార్టీలు ఎప్పుడైనా చెప్పాయా? అని ప్రశ్నించారు.

అవినీతి చిట్టా ఏమైంది?

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో బీఆర్ఎస్ అవినీతి చిట్టాను బయటపెడతామని హామీ ఇచ్చిందని రాంచందర్ రావు గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు దాటినా ఒక్కరినైనా జైలుకు పంపలేదని విమర్శించారు. అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయని ఆరోపించారు. రైతులను మోసం చేస్తున్నారు

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనకు ప్రీమియం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

టీచర్ల అరెస్టుపైనా విమర్శలు

తమ సమస్యలను పరిష్కరించాలని గాంధీ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులను అరెస్టు చేశారని రాంచందర్ రావు అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు.

బీజేపీ ప్రత్యామ్నాయంగా ఎదుగుతోంది

కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుతో ప్రజలు విసిగిపోయారని రాంచందర్ రావు అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీగా అవతరిస్తోందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్న ప్రజలు

- **కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి**
- **గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడికి నివాళులు**
- **జమ్మికుంట గాంధీచౌక్‌లో విగ్రహానికి పూలమాల**
- **వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారన్న బండి**
- **గాంధీ అసలైన వారసుడు మోదీ, బీజేపీ అని వ్యాఖ్య**
- **కాంగ్రెస్‌పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు**
- **తెలంగాణలో రామరాజ్యం తీసుకొస్తామని ప్రకటన**
- **రేవంత్ రెడ్డిపై మతపరమైన వ్యాఖ్యల ఆరోపణ**
- **ఖైరతాబాద్ ఉపఎన్నికపై బండి సంజయ్ వ్యాఖ్యలు**
- **డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడి**
- **కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయమని వ్యాఖ్య**

హైదరాబాద్, (డీడీ9వార్త):

గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. దేశ ప్రజలు 'కాంగ్రెస్ ముక్త్ భారత్' కోరుకుంటున్నారని అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట గాంధీచౌక్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

వారసత్వ రాజకీయాలపై విమర్శలు

వారసత్వ రాజకీయాలను మహాత్మా గాంధీ వ్యతిరేకించారని బండి సంజయ్ అన్నారు. గాంధీ అసలైన వారసుడు ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్‌ను 'ఇటలీ నేషనల్ కాంగ్రెస్'కు డూప్లికేట్‌గా అభివర్ణిస్తూ.. గాంధీ కుటుంబంపై విమర్శలు చేశారు.

తెలంగాణలో రామరాజ్యం తెస్తాం

రాబోయే రోజుల్లో గాంధీ వారసులుగా తెలంగాణలో రామరాజ్యం తీసుకొస్తామని బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలను ఆయన బీజేపీ రాజకీయ దృక్పథంగా పేర్కొన్నారు.

రేవంత్‌పై ఆరోపణలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ల పేరుతో హిందువులను విభజించే ప్రయత్నం చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. ఖైరతాబాద్ ఉపఎన్నికపై కూడా ఆయన మాట్లాడారు. ఖైరతాబాద్‌లో ముస్లిం ఓటర్ల సంఖ్యను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నాయకులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అయితే నియోజకవర్గంలో హిందూ ఓటర్లు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారని పేర్కొన్నారు.

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని బండి సంజయ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే తెలంగాణలో అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం

- **కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్**
- **మదనపల్లెలో ఉద్యానహబ్, ఐఎస్ఏకు శంకుస్థాపన**
- **కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్**
- **రైతులకు కిసాన్ క్రెడిట్ ద్వారా పంట రుణాలు**
- **యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడి**
- **యూరియా బ్యాగ్ రూ.300 కంటే ఎక్కువకు విక్రయించొద్దని ఆదేశాలు**
- **గ్రామాల్లో గోబర్ధన్ స్కీమ్‌తో బయోగ్యాస్ ఉత్పత్తి**
- **పంట నష్టాల నుంచి రైతులను కాపాడేందుకు కిసాన్ ఇన్సూరెన్స్**
- **సూర్యఘర్, పీఎం కుసుమ్ యోజనలతో సోలార్ పంపులు**
- **సోలార్ పంపుల ద్వారా ఉచిత విద్యుత్ అందించే ఏర్పాట్లు**
- **రాయలసీమ వ్యవసాయాభివృద్ధికి కేంద్రం సహకారం**

హైదరాబాద్, (డీడీ9వార్త):


రాయలసీమను 'రతనాల సీమ'గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐఎస్ఏ) శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

కిసాన్ క్రెడిట్‌తో పంట రుణాలు

కిసాన్‌క్రెడిట్ కార్డుద్వారా రైతులకు పంటకు అవసరమైన డబ్బులు అందుతున్నాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. రైతులు సాగు సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఈ విధానం ఉపయోగపడుతుందని చెప్పారు.

యూరియా కొరత లేకుండా చర్యలు

దేశంలో యూరియా కొరత లేకుండా



కేంద్రం పలు చర్యలు చేపడుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. యూరియా ఒక్కో బ్యాగ్‌ను రూ.300 కంటే ఎక్కువకు విక్రయించకూడదని గట్టి ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.

బయోగ్యాస్ ఉత్పత్తికి గోబర్ధన్

గ్రామాల్లో గోబర్ధన్ స్కీమ్ ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తికి అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని నిర్మలా సీతారామన్ తెలిపారు. పశువుల వ్యర్థాలు, సేంద్రియ వ్యర్థాలను ఉపయోగించుకునేలా ఈ విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

పంట నష్టాల నుంచి రక్షణ

రైతులకు పంట నష్టం వచ్చినప్పుడు ఆర్థిక భరోసా కల్పించేందుకు కిసాన్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకొచ్చామని కేంద్రమంత్రి తెలిపారు. పంట నష్టాల వల్ల రైతులపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడమే దీని ఉద్దేశమని చెప్పారు.

సోలార్ పంపులకు ప్రోత్సాహం

సూర్యఘర్ యోజన, పీఎం కుసుమ్ యోజన ద్వారా సోలార్ పంపులను ఏర్పాటు చేస్తున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు. సోలార్ పంపుల ద్వారా రైతులకు ఉచిత విద్యుత్ అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రైతులకు తక్కువ ఖర్చుతో సాగునీరు, విద్యుత్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. రాయలసీమలో ఉద్యాన, వ్యవసాయ రంగాల అభివృద్ధికి కేంద్ర పథకాలను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.

హైదరాబాద్‌లో మెట్రో–ఆర్టీసీ కామన్ పాస్..

మొదటిపేజీ తరువాయి



బేగంపేట నుంచి ఈ కామన్ పాస్‌లతో భట్టి విక్రమార్క, మంత్రులు మెట్రోలో ప్రయాణించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.

ఒకే పాస్‌తో మెట్రో, ఆర్టీసీ

మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ సేవలను ఒకే పాస్‌తో వినియోగించుకునేలా ఈ విధానాన్ని తీసుకొచ్చారు. రోజువారీ కామన్ పాస్ ధర రూ.400గా నిర్ణయించారు. ఇందులో మెట్రో వాటా రూ.300, ఆర్టీసీ వాటా రూ.100గా ఉంటుంది. నెలవారీ కామన్ పాస్ ధర రూ.8,500 కాగా.. ఇందులో మెట్రో వాటా రూ.7,000, ఆర్టీసీ వాటా రూ.1,500గా ఉంటుంది. మొదటిసారి కార్డు తీసుకునే సమయంలో రూ.100 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి. కార్డు తిరిగి ఇచ్చినప్పుడు ఈ మొత్తం వాపసు లభిస్తుంది.

ట్రాఫిక్, కాలుష్యం తగ్గించడమే లక్ష్యం

ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించామని చెప్పారు. ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతం అయితే నగరంలో ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యం తగ్గుతాయని పేర్కొన్నారు. ఆర్టీసీ, మెట్రోతో పాటు ఆటో సేవలను కూడా సమన్వయం చేసి ప్రయాణికులకు సులభమైన రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని పొన్నం తెలిపారు. ఫస్ట్ మైల్, లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఆటో రంగాన్ని కూడా ప్రజా రవాణా వ్యవస్థలో భాగస్వామ్యం చేస్తున్నట్లు వెల్లడించారు.

ఆటో డ్రైవర్లకు న్యాయం చేస్తాం

ఆటో డ్రైవర్లు ప్రజా రవాణా వ్యవస్థలో కీలక భాగస్వాములని పొన్నం ప్రభాకర్ అన్నారు. దాదాపు 12 ఏళ్లుగా పెరగని ఆటో ఛార్జీలపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలన చేస్తోందని తెలిపారు. ప్రజలపై అదనపు భారం పడకుండా, ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేలా ఛార్జీలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని పొన్నం తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు.

రూ.52 వేల కోట్లతో అభివృద్ధి పనులు

హైదరాబాద్‌లో ప్రస్తుతం రూ.52 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మెట్రో ఫేజ్ 2లో రూ.38 వేల కోట్లతో పనులు చేపడుతున్నామని చెప్పారు. 366 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్, 21 రేడియల్ రోడ్ల అభివృద్ధి వంటి ప్రాజెక్టులను చేపడుతున్నట్లు తెలిపారు. మూసీ పునర్నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌ను మోస్ట్ లివబుల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నగరంలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులను నడిపే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆటోలకు రెట్రోఫిట్మెంట్‌ను తీసుకొచ్చామని, హిల్ట్ పాలసీని కూడా తీసుకొస్తున్నామని తెలిపారు.

విజన్-2047లో ప్రజా రవాణాకు ప్రాధాన్యం

విజన్2047లో ప్రజా రవాణాకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. భవిష్యత్ తరాలకు అనుగుణంగా సమగ్ర ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తామని చెప్పారు. హైదరాబాద్‌లో ఆర్టీసీ, మెట్రో, ఆటో తదితర రవాణా వ్యవస్థలను టెక్నాలజీతో అనుసంధానం చేస్తామని వెల్లడించారు. ప్రయాణికులకు సులభమైన, సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యంకల్పించడమేప్రభుత్వలక్ష్యమనిచెప్పారు. భవిష్యత్తులో మరిన్నిరవాణా సేవలను ఒకేడిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకితీసుకురావడానికిచర్యలుతీసుకుంటామనిపొన్నంప్రభాకర్‌తెలిపారు.

హనుమాన్ చాలీసా చదివి ధైర్యం తెచ్చుకున్నా

మొదటిపేజీ తరువాయి

కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయలేదని అన్నారు. మచ్చర్ త్వరగా కోలుకోవాలని యావత్ భారతదేశం కోరుకుంటోందని తెలిపారు.

'నేను లేవకపోతే అందరూ చనిపోయేవారు'

మోదీతో మాట్లాడిన సమయంలో మచ్చర్ భావోద్వేగానికి గురయ్యారు. కాక్‌పిట్‌లో దాడి జరిగినప్పుడు తాను తీవ్రంగా గాయపడ్డానని చెప్పారు. విమానం కిందకు పడిపోతున్నట్లు గుర్తించానన్నారు.

ఆ సమయంలో తాను ఎలాగైనా పైకి లేవాల్సిందేనని నిర్ణయించుకున్నట్లు వివరించారు. తాను లేవకపోతే విమానంలోని ప్రయాణికులంతా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అర్థమైందన్నారు. గాయాలతోనే కాక్‌పిట్ తలుపు తెరిచానని చెప్పారు. దీంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి వచ్చి దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

'హనుమాన్ చాలీసా జపించాను'

తీవ్రమైన పరిస్థితుల్లో తాను హనుమాన్ చాలీసా జపించానని మచ్చర్ తెలిపారు. ఇలాంటి అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు దాన్ని పరిష్తానని చెప్పారు. దాడి సమయంలోనూ అదే చేశానన్నారు. తనకు గాయాలైన విషయాన్ని ఆ సమయంలో పట్టించుకోలేదని.. ఎవరి ప్రాణాలు పోకూడదనే ఆలోచనతోనే ఉన్నానని వివరించారు.

'మీ నుంచి కాల్ రావడం గర్వంగా ఉంది'

మోదీ తనకు ఎంతో ఆరాధ్యమైన వ్యక్తి అని మచ్చర్ అన్నారు. ఆయన నుంచి ఫోన్ రావడం ప్రత్యేకమైన క్షణమని చెప్పారు. ఇది తాను ఊహించని విషయమన్నారు.

174 మందితో ప్రయాణం

ఫ్లెదుబాయ్ ఎఫ్‌జెడ్1073 విమానం దుబాయ్ నుంచి టెల్‌అవీవ్‌కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. విమానంలో 174 మంది ఉన్నారు. కాక్‌పిట్‌లో సహ పైలట్ మచ్చర్‌పై దాడి చేసినట్లు అధికారులు, అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఆ సమయంలో విమానం వేగంగా కిందకు దిగింది. గాయపడినప్పటికీ మచ్చర్ కాక్‌పిట్ తలుపు తెరవడంతో ప్రయాణికులు, సిబ్బంది జోక్యం చేసుకున్నారు. అనంతరం మరో పైలట్ బృందం విమానాన్ని అదుపులోకి తీసుక

కొడంగల్‌లో బీఆర్ఎస్ భారీ సభ

మొదటిపేజీ తరువాయి

సమాధానం ఇస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడైనా పర్యటించవచ్చని, అయితే సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా?

సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా అని తలసాని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేటలో కూడా సభ నిర్వహిస్తానని చెబుతున్నారని తెలిపారు. సిద్దిపేటలో సభ పూర్తయిన తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ నిర్వహిస్తామని ప్రకటించారు. సిరిసిల్ల సభతో రేవంత్ రెడ్డికి వచ్చిన రాజకీయ మైలేజ్ కంటే నష్టమే ఎక్కువగా జరిగిందని తలసాని వ్యాఖ్యానించారు.

కొడంగల్ సభతో చెమటలు పడతాయి

బీఆర్ఎస్ కొడంగల్‌లో నిర్వహించే సభతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెమటలు పడతాయని తలసాని అన్నారు. ఈ సభ ద్వారా బీఆర్ఎస్ తన బలాన్ని చాటుతుందని చెప్పారు.

ఖైరతాబాద్‌లో బీఆర్ఎస్‌దే గెలుపు

ఖైరతాబాద్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ వంద శాతం విజయం సాధిస్తుందని తలసాని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీలు మారిన కారణంగా దానం నాగేందర్‌పై ఖైరతాబాద్ ఓటర్లు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. గతంలో ఓటు హక్కును వినియోగించుకోని వారు సైతం ఈ ఉపఎన్నికలో కసితో ఓటు వేస్తారని పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ పరిస్థితి వేరు

జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ ఉపఎన్నికల పరిస్థితి ఖైరతాబాద్‌కు భిన్నంగా ఉంటుందని తలసాని అన్నారు. డబ్బులు ఇచ్చినా ఈసారి ఓటర్లు కాంగ్రెస్‌కు ఓటు వేయరని వ్యాఖ్యానించారు.

సస్పెన్షన్‌పై స్పీకర్‌ను ప్రశ్నించిన తలసాని

అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడంపైనా



తలసాని స్పందించారు. తాము అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసేంత తప్పు ఏం చేశామని ప్రశ్నించారు. బయట జరిగిన గొడవకు స్పీకర్‌కు ఏం సంబంధమని నిలదీశారు. అసెంబ్లీలో జరిగిన పరిణామాలపై స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని తలసాని తప్పుబట్టారు.



గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ

జనగామ అక్టోబర్ 2(డిడి 9వార్త)బ్యూరో

లింగాల ఘనపూర్ మండల పరిధిలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీలో గాంధీ జయంతి సందర్భంగా నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న 375 రకాల పనులపై చర్చించారు. ప్రతి కుటుంబం నుంచి అర్హులైన వారు ఉపాధి హామీ పనుల్లో పాల్గొనాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో డీపీఓ వెంకట్‌రెడ్డి, ఎంపీఓ సంపత్, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డు సభ్యులు, సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



యాప్ సేవలతో ఆటో కార్మికులకు ఉపాధి కరువు

జనగామ అక్టోబర్ 2(డిడి 9వార్త)బ్యూరో

జనగామలో రాపిడో, ఓలా, ఉబర్ వంటి ప్రైవేట్ యాప్‌లతో ఆటో కార్మికులకు కిరాయిలు తగ్గి జీవనోపాధి దెబ్బతింటోందని ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం జనగామలోని టీఆర్వీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాచర్ల భిక్షపతి, జిల్లా అధ్యక్షుడు కట్ట సదానందంకు వినతిపత్రం అందజేశారు. సమస్యను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆటో వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు , మహమ్మద్ అక్తర్ పాషా, మహమ్మద్ అఫ్సర్, జేరిపోతుల కుమార్,బాల్దే శ్రీశైలం, బూడిద ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





నల్లా నరసింహులు పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

జనగామ అక్టోబర్ 2(డిడి 9వార్త)బ్యూరో

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు నల్లా నరసింహులు 100వ జయంతి వేడుకలను జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఉన్న నల్లా నరసింహులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నల్లా నరసింహులు శత జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ దోర్నాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ నిర్వహించారు.

సభలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్‌రావు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నల్లా నరసింహులు సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన పోరాట చరిత్రను భావితరాలకు అందించేందుకు జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, బహుజన వర్గాలను చైతన్యపరిచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నల్లా నరసింహులు విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని, ప్రముఖ విశ్వవిద్యాలయాలకు ఆయన పేరు పెట్టాలని వక్తలు డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నల్లా అరుణనేత, ప్రముఖ రచయిత పాశం యాదగిరి, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, బీసీ ఉద్యమకారుడు ఒట్టె జానయ్య యాదవ్, జనగామ మునిసిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, వివిధ బీసీ, బహుజన సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, సమితి నాయకులు పాల్గొన్నారు.





తెలంగాణలో ఆటో ఛార్జీల పెంపు.. ఇక మీటర్ లెక్క ఇదే.!

- **తొలి 1.6 కిలోమీటర్లకు రూ.30 కనీస ఛార్జీ**
- **ఆ తర్వాత కిలోమీటరుకు రూ.14 చొప్పున వసూలు**
- **రాత్రి వేళల్లో 1.5 రెట్లు అదనపు ఛార్జీ**
- **డిజిటల్ మీటర్ల రీసెట్టింగ్‌పై కొత్త నిబంధనలు**

హైదరాబాద్,(డీడీ9వార్త):

రాష్ట్రంలో ఆటోరిక్షా ప్రయాణ ఛార్జీల సవరణకు సంబంధించి నూతన నిబంధనలు, రుసుముల వివరాలను ప్రభుత్వం సవరించింది. ప్రయాణికులపై పడే భారాన్ని, ఆటో డ్రైవర్ల నిర్వహణ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుని కొత్త విధానాన్ని ఖరారు చేశారు. నూతన నిబంధనల ప్రకారం తొలి 1.6 కిలోమీటర్ల ప్రయాణానికి కనీస ఛార్జీగా రూ. 30 నిర్ణయించారు. ఆ తర్వాత ప్రయాణించే ప్రతి అదనపు కిలోమీటరుకు రూ. 14 చొప్పున వసూలు చేయనున్నారు. ఇక ప్రయాణంలో ట్రాఫిక్ లేదా ఇతర కారణాల వల్ల వాహనం నిలిచిపోయినప్పుడు వర్తించే వెయిటింగ్ ఛార్జీలను నిమిషానికి 75 పైసలుగా నిర్ణయించారు.

రాత్రి వేళల్లో అదనపు ఛార్జీలు.. లగేజీపై స్పష్టత రాత్రి వేళల్లో ప్రయాణించే ప్రయాణికులకు ప్రత్యేక ఛార్జీల విధానం వర్తించనుంది. రాత్రి 11.00 గంటల నుంచి ఉదయం 5.00 గంటల మధ్య నడిచే ఆటోలకు సాధారణ ఛార్జీ కంటే ఒకటిన్నర రెట్లు (1.5 రెట్లు) అధికంగా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. అలాగే ప్రయాణికులతో పాటు ఉండే సామాను విషయంలోనూ స్పష్టమైన సడలింపులు ఇచ్చారు. చిన్న తరహా బ్రీఫ్ కేస్, హ్యాండ్ బ్యాగ్, 60×40 సెంటీమీటర్ల కంటే తక్కువ కొలతలు కలిగిన అటాచ్డ్ కేసులు లేదా బ్యాగులకు ఎలాంటి అదనపు రుసుము ఉండదు. వీటి కంటే పెద్దగా ఉండే ప్రతి ప్యాకేజీకి రూ. 0.50 పైసల చొప్పున లగేజీ ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. ఒక ఆటోలో గరిష్టంగా 100 కిలోల వరకు లగేజీని అనుమతిస్తారు.



డిజిటల్ ఆటో మీటర్ల రీసెట్టింగ్ నిబంధనలు నూతన టారిఫ్‌కు అనుగుణంగా ఆటోల్లో ఉండే డిజిటల్ మీటర్లలో మార్పులు చేయాలని స్పష్టం చేశారు. ప్రయాణం ప్రారంభంలో డిజిటల్ మీటర్‌ను ఆన్ చేసిన వెంటనే కనీస ఛార్జీగా రూ. 30.00 నమోదు కావాలి. ప్రారంభ 1.60 కిలోమీటర్ల ప్రయాణం పూర్తయిన తర్వాత, తదుపరి ప్రయాణంలో ప్రతి 1/10వ కిలోమీటరుకు (ప్రతి 100 మీటర్లకు) రూ. 1.40 పైసల చొప్పున ఛార్జీ పెరుగుతూ ఉండేలా మీటర్ సెట్టింగ్‌లను మార్చాల్సి ఉంటుంది. పారదర్శకమైన సేవల కోసం ఈ నియమాలను ఖచ్చితంగా పాటించాలని రవాణా శాఖ స్పష్టం చేసింది.

జనగామజర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- **IJU పిలుపు మేరకు జనగామలో TUWJ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి**

జనగామ, అక్టోబర్ 2: (డిడి9) వార్త





జనగామజర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (IJU) పిలుపు మేరకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ) జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారుజనగామ గాంధీ చౌరస్తా నుంచి జర్నలిస్టులు ర్యాలీగా బయలుదేరి మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ గాంధీ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జర్నలిస్టుల వృత్తిపరమైన భద్రత, ఉద్యోగ భద్రత, సామాజిక మరియు ఆర్థిక సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టుల ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని, జర్నలిస్టుల హక్కులకు చట్టపరమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు.

కార్యక్రమంలో TUWJ జనగామ జిల్లా అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగల భిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పార్నంది వెంకటస్వామి, జిల్లా కోశాధికారి ఓరుగంటి సంతోష్ , శ్రీబాష్యం శేషాద్రి, కొత్తపల్లి కిరణ్, కన్న పర్శరాములు, కెమిడి ఉపేందర్, గణేష్, జంపాల శ్రీనివాస్, శశిధర్, రాణాప్రతాప్, తిప్పారపు ఉపేందర్, రహమాన్, మండల మోహన్, ఆకుల మహేశ్, నాసగోని శ్రీనివాస్, లావు జైపాల్ రెడ్డి, యండి ఎజాజ్, బట్టమేకల రాజు, మణి, పాలబిందెల రవీందర్, అశీష్, బాలు, అంకుశ్, శ్రీను, జితేందర్, సోమేష్, చింతకింది కిష్టమూర్తి, శివరాం, పర్శరామ్, బాస్కర్, సాగర్, మదు, నవీన్, వేణుగోపాల్, మోహన్, కిరణ్, శ్రీను, ఓంకార్, బాస్కర్, ఎల్లయ్య, నరేష్,గోపర్ధన, బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

జనగామకాంగ్రెస్ కుటుంబ సభ్యులను పరామర్శ కాంగ్రెస్ నేతలు

జనగామ అక్టోబర్ 2 (డిడి9) వార్త

జనగామ మండలం గానుగుపహాడ్ గ్రామ యూత్ అధ్యక్షులు రెడ్డబోయిన మధు తాత రెడ్డబోయిన నర్సయ్య (85) నిన్నటి రోజున స్వర్గస్తులైన విషయం తెలుసుకొని,

జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యేకొమ్మూరి_ప్రతాప్ రెడ్డి సూచన మేరకు వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక_శివరాజ్_యాదవ్జిల్లా మాజీ ఉపాధ్యక్షులుసర్వాల నర్సింగ రావు, జనగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా శ్రీధర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజ్ ,యూత్ కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,జనగామ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బనుక ప్రభాకర్,యూత్ కాంగ్రెస్ జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యకులు తుపాకుల రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులులక్ష్మీనారాయణ,సెంకరయ్య,నర్సయ్య,రవీందర్,కమలాకర్,సంపత్, శ్రవణ్,రవి,కరుణాకర్,సందీప్ ,రాజు తదితరులు పాల్గొన్నారు



బైకు అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి

కన్నాయిగూడెం: అక్టోబర్ 2 (డిడి9 వార్త)

కన్నాయిగూడెం మండలంలో గంగూడెం దగ్గరలో గురువారం రాత్రి సుమారు 11 గంటలకు బైకు అదుపుతప్పి పక్కన ఉన్న చిన్న కాలువలో పడి వ్యక్తి మృతి చెందడం జరిగింది.తుమ్మ రమేష్/వెంకటేశ్వర్లు (వయసు 48) వాజేడు మండలంలో గల పేరూరు గ్రామనికి చెందిన వారిగా గుర్తించారు సమాచారం అందుకున్న కన్నాయిగూడెం పోలీస్ లు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాడీ ను ఎటురునాగరం హాస్పిటల్ కి తరలించారు ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



నెలలు గడుస్తున్నా ఆర్టీఐ సమాచారం ఇవ్వని మండల విద్యా వనరుల కేంద్రం?

- **ఆర్టీఐకి కూడా స్పందన కరువేనా అంటున్న దరఖాస్తుదారులు**

బోనకల్,అక్టోబర్ 2, (డీడీ9 వార్త):



మండల విద్యా వనరుల కేంద్రంలో పలు అంశాలకు సంబంధించిన సమాచారం కోరుతూ ఓ దరఖాస్తుదారుడు ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు సమాచారం అందలేదని వాపోతున్నారు. దరఖాస్తు చేసినప్పటి నుంచి సంబంధిత అధికారుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో అసలు ఆర్టీఐ దరఖాస్తుకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఆర్టీఐ చట్టం ద్వారా సమాచారం కోరినప్పుడు నిర్ణీత గడువులోగా సమాచారం అందించాల్సి ఉన్నప్పటికీ, ఇంతకాలం గడిచినా సమాచారం అందకపోవడంపై దరఖాస్తుదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడిగిన సమాచారం కార్యాలయంలో అందుబాటులో ఉంటే ఆలస్యం ఎందుకు? సమాచారం ఇవ్వకుండా జాప్యం చేయడానికి కారణమేంటి? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయంలోనే ఆర్టీఐ దరఖాస్తుకు స్పందన లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి, దరఖాస్తుదారుడికి సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

జేబులు నిండేది మిల్లర్లవే.. ఖాళీ అయ్యేది రైతులవే..!

- **బస్తాకు 5–6 కేజీల తరుగు పేరుతో నిలువు దోపిడీ..!**
- **లారీకి రూ.1.50 లక్షల నుంచి రూ.3.50 లక్షల వరకు కోతలంటూ ఆరోపణలు..**
- **అధికారుల తనిఖీలపై రైతుల్లో అనుమానాలు**

ఏటూరునాగారం క్రైం డి డి డి డి 9 వార్త.అక్టోబర్ 02:





రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర వస్తే చాలని ఆశపడతాడు.అప్పులు తీర్చి, కుటుంబాన్ని పోషించుకోవచ్చని కలలు కంటాడు. కానీ కొనుగోలు కేంద్రం దాటి మిల్లుకు చేరిన తర్వాతే అసలు కథ మొదలవుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. తేమ పేరుతో బస్తాకు 5 నుంచి 6 కేజీల వరకు తరుగు తీస్తూ రైతుల కష్టార్జితాన్ని కోత పెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని నిబంధనల ప్రకారం తూకం వేసి లారీలకు ఎక్కిస్తున్నారని,అయితే మిల్లుకు చేరిన తర్వాత ధాన్యం తూకం సమయంలో భారీగా తరుగు తీస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక లారీలో 200 నుంచి 250 బస్తాల వరకు ధాన్యం ఉంటే,బస్తాకు 5-6 కేజీల చొప్పున తరుగు పేరుతో 6 నుంచి 8 బస్తాల ధాన్యానికి సమానమైన కోత పడుతోందని రైతులు వాపోతున్నారు.ఒక్క రైతుకు రూ.10 వేల నుంచి రూ.60 వేల వరకు నష్టం వాటిల్లుతున్న సందర్భాలున్నాయని రైతులు చెబుతున్నారు.సాధారణంగా ఒక లారీలో ఇద్దరు నుంచి నలుగురు రైతుల ధాన్యం ఉంటుందని,ఈ లెక్కన లారీకి రూ.1.50 లక్షల నుంచి రూ.3.50 లక్షల వరకు రైతుల డబ్బు కోతకు గురవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అసలు దోపిడీ మిల్లుల వద్దేనా..?

కొనుగోలు కేంద్రం నుంచి లారీ బయలుదేరినప్పుడు రైతు ముఖంలో ఆనందం కనిపిస్తుంది. తన ధాన్యం అమ్ముడైందని,డబ్బులు ఖాతాలో పడతాయని కుటుంబ సభ్యులతో చెప్పుకుంటూ ఊరట చెందుతాడు. కానీ మిల్లుకు చేరిన తర్వాత తేమ పేరుతో తరుగు తీస్తున్నారని తెలిసి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ధాన్యం తేమ శాతం ఎక్కువగా ఉందనే కారణంతో బస్తాకు 5-6 కేజీల వరకు కోత విధిస్తున్నారని, దీనిపై స్పష్టమైన కొలతలు, నిబంధనలు,రికార్డులు ఏమిటో రైతులకు తెలియడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.డబ్బులు ఖాతాలో జమ అయిన తర్వాత లెక్కలు చూసుకుంటే అసలు నష్టం అర్థమవుతోందని పలువురు రైతులు చెబుతున్నారు.ఒక్క రైతు రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు నష్టపోతే,ఒక లారీలో పలువురు రైతులు ఉంటే మొత్తం నష్టం భారీగా ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక కొనుగోలు కేంద్రం నుంచి రోజుకు 8 నుంచి 10,కొన్ని సందర్భాల్లో 14 లారీల వరకు ధాన్యం మిల్లులకు తరలివెళ్తే,రైతులపై పడుతున్న ఆర్థిక భారం ఎంత ఉంటుందో అధికారులు లెక్కలు తేల్చాల్సిన అవసరం ఉంది.

కేంద్రం వద్ద కోత లేదు..

మిల్లుకు వెళ్లగానే ఎందుకు...?

కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల ధాన్యాన్ని తూకం వేసి లారీలకు ఎక్కిస్తున్నప్పటికీ,మిల్లుల వద్దకు వెళ్లిన తర్వాతే భారీ తరుగు ఎందుకు వస్తోందన్నది రైతుల ప్రధాన ప్రశ్న. తేమ శాతం ఆధారంగా తరుగు తీస్తున్నట్లయితే,ప్రతి లారీకి సంబంధించిన తేమ పరీక్ష వివరాలు, తూకం వివరాలు,తరుగు లెక్కలు పారదర్శకంగా నమోదు చేయాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రంలో వేసిన తూకానికి, మిల్లులో నమోదైన తూకానికి మధ్య ఎంత తేడా ఉందో అధికారులు బహిరంగంగా వెల్లడించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

ములుగు జిల్లాలో మిల్లర్లదే హవా.. తనిఖీ అధికారులు ఏం చేస్తున్నారు..?

గత ఖరీఫ్ సీజన్‌లో తాడ్వాయి మండలంలోని పలు క్లస్టర్ల నుంచి భారీగా ధాన్యం మిల్లులకు తరలివెళ్లిందని సమాచారం.ధాన్యం తరలించిన తర్వాత మిల్లుల వద్ద రైతుల ధాన్యానికి సంబంధించిన లెక్కలు ఎలా నమోదు చేశారు..? ఎంత తరుగు తీసుకున్నారు..? తేమ శాతం ఎంతగా నమోదైంది..? రైతుల ఖాతాల్లో ఎంత మొత్తం జమైంది..? అనే అంశాలపై సమగ్రంగా విచారణ జరపాల్సిన అవసరం ఉంది.మిల్లుల తనిఖీలకు అధికారులు,డీఎం టీమ్‌లు వస్తున్నప్పటికీ కొన్నిచోట్ల మిల్లర్





యజమానులతో మాట్లాడి వెళ్లిపోతున్నారనే ఆరోపణలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారుల వివరణ,తనిఖీ నివేదికలు వెలుగులోకి రావాల్సి ఉంది.తనిఖీలు కేవలం నామమాత్రంగా కాకుండా, కొనుగోలు కేంద్రం నుంచి మిల్లుకు చేరిన ధాన్యం పరిమాణం నుంచి రైతుల ఖాతాల్లో జమ అయిన మొత్తాల వరకు పూర్తి స్థాయిలో ఆడిట్ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

తాడ్వాయి నుంచి మేడారం వరకు..

లారీల కోసం రైతుల వెతలు

ధాన్యం లారీల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు కూడా మరో సమస్యగా మారాయని ఆరోపణలు ఉన్నాయి. తాడ్వాయి,మేడారం ప్రాంతాల్లో ధాన్యం తరలింపులో పోలీస్ సిబ్బంది అందిస్తున్న సహకారం మరువలేనిదని పలువురు పేర్కొంటున్నారు.అయితే ధాన్యం కొనుగోలు నుంచి మిల్లులో తూకం వరకు మొత్తం ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా సంబంధిత శాఖలు పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది.

రూ.కోట్లలో రైతుల నష్టం జరిగిందా..?


ఒక్కో కొనుగోలు కేంద్రంలోనే రోజుకు కోట్ల రూపాయల విలువైన ధాన్యం లావాదేవీలు జరుగుతున్న నేపథ్యంలో తరుగు పేరుతో భారీగా కోతలు జరిగితే రైతులపై పడే నష్టం కోట్లలోకి చేరే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తాడ్వాయి, కాటాపురం తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించిన ధాన్యంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని వారు కోరుతున్నారు. ములుగు జిల్లా లోని మంగపేట, రామన్నగూడెం,మహ్మద్‌గౌస్‌పల్లె, కాటాపురం,పస్రా,గోవిందరావుపేట,చల్వాయి తదితర ప్రాంతాలకు తరలిన ధాన్యం లెక్కలను అధికారులు పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.రైతుల ధాన్యానికి సంబంధించిన తూకం పట్టీలు, లారీ వివరాలు,మిల్లుల రిసీవింగ్ రికార్డులు,తేమ పరీక్షలు,తరుగు వివరాలు,రైతుల ఖాతాల్లో జమ అయిన మొత్తాలను సరిపోల్చితే అసలు లెక్క తేలుతుందని అంటున్న రైతులు. రైతుల కష్టార్జితంపై తరుగు పేరుతో అన్యాయం జరుగుతోందనే ఆరోపణలు నిజమా..? నిజం అయితే బాధ్యులపై చర్యలు ఎప్పుడు..?మిల్లుల వద్ద జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న భారీ తరుగు దందాపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

పేద ప్రజల పెళ్లిళ్లకు పెద్దన్న కేసీఆర్

- **కెసిఆర్ మదిలో పుట్టింది కళ్యాణ లక్ష్మి పుట్టింది భాగ్య తండా లోనే**
- **కెసిఆర్ అంటేనే తెలంగాణ తెలంగాణ అంటేనే కెసిఆర్**
- **కళ్యాణ లక్ష్మి పథకం వెనుక పేద కుటుంబం కన్నీటి గాధ**
- **ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన తులం బంగారం హామీ ఏమైంది**
- **ప్రజలను మోసగించి గద్దెనెక్కిన సర్కారుకు ప్రజలే బుద్ధి చెబుతారు**
- **మాజీ మంత్రి బిఆర్ఎస్ నాయకురాలు సత్యవతి రాథోడ్**
- **మాజీ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత**
- **టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాపుల మర్రి లక్ష్మణ్ బాబు**

ములుగు, అక్టోబర్ 2, డిడి 9 వార్త :

ఓ నిరుపేద కుటుంబంలోని కన్నీటి గాధ తో స్పందించిన కేసీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని దరువుపొండించి తెలంగాణలో లక్షలాది మంది మహిళలను ఆదుకున్నారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ములుగు జిల్లా మండలం భాగ్య తండాలో కెసిఆర్ కృతజ్ఞత కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు కాకుల మరి లక్ష్మణ్ బాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ మాలోతు కవిత, ఆలేరు మాజీ ఎమ్మెల్యే సునీత, మాజీ జెడ్పీ చైర్మన్ గండ జ్యోతి, కాకులమర్రి శ్రీలత, మాజీ జెడ్పీ చైర్మన్ ములుగు బడే నాగజ్యోతి, జిల్లా నాయకులు వేముల భిక్షపతి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవింద నాయక్, టిఆర్ఎస్ మల్లంపల్లి మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పోరిక విజయరం, మాజీ ఎంపీపీ మసరగాని వినయ్ కుమార్, బేతల్లి గోపాల్ రెడ్డి, బిత్తి సతీష్, బైకాని సాగర్, బుల్లెట్ ఓదెలు, కోకిల మహేష్, ఆకుతోట చంద్రమౌళి, భూక్య జంపన్న, కోళ్ల వెంకన్న, రమణారెడ్డి, మాచర్ల ప్రభాకర్ లు హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం. గ్రామంలోని మహిళలందరికీ విలువైన చీరలు పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత లు మాట్లాడుతూ.., కళ్యాణ లక్ష్మి పథకం రూపొందించి నేటికి 12 సంవత్సరాలు గడిచిందని, లక్షలాది మంది పేద మహిళల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి ఎంతో దోహద పడిందని అన్నారు. తాము చేపడుతున్న కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కావాలని కొంతమంది ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సరైనది కాదని అన్నారు. ఫ్లెక్సీ లోని వ్యక్తుల కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఏ పార్టీ న్యాయం చేసిందో చెప్పాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 420 హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మహిళలకు ఇస్తానన్న తులం బంగారం ఇవ్వాలని, కళ్యాణ లక్ష్మి కోర్టు కేసు పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషిచేసి ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కాగా ఈ కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు పిల్లలు పెద్దలు అందరూ హాజరయ్యారు.

గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..


- **పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపు.**

మణుగూరు. అక్టోబర్ 2(డి డి 9వార్త)

జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించి ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు.

గాంధీజీ అనుసరించిన అహింసా మార్గం, సత్యాగ్రహ సిద్ధాంతాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంటరానితనం నిర్మూలన, సామాజిక సమానత్వం, గ్రామ స్వరాజ్యం, స్వదేశీ వస్తువుల వినియోగం, పేదల అభ్యున్నతి వంటి అంశాలకు గాంధీజీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.

ప్రస్తుత సమాజంలో శాంతి, సహనం, పరస్పర గౌరవం, సోదరభావం ఎంతో అవసరమని అన్నారు. విభేదాలను హింసకు తావులేకుండా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సత్యం, అహింస, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. పేదలు, బలహీన వర్గాలు, అణగారిన ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావడమే మహాత్మా గాంధీకి అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో అవినీతికి తావులేదు

- **లక్కీ డ్రా ద్వారానే అర్హుల ఎంపిక**
- **ఇళ్లను అమ్ముకున్నా, అద్దెకిచ్చినా పట్టా రద్దు: కాంగ్రెస్ నేతలు**

బోధన్, నిజామాబాద్ జిల్లా, అక్టోబర్ 02(డిడి9 వార్త) :

బోధన్ పట్టణంలో నిరాశ్రయులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, లబ్ధిదారులు దళారులకు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అంకుదాము, పాషా మొహీనుద్దీన్, తూము శరత్ రెడ్డి, ఇమ్రాన్ తదితరులు మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ ప్రధాన సలహాదారు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్డీవో విజయకుమారి నేతృత్వంలో అధికారుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించే అర్హుల ను ఎంపిక చేశామని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎవరైనా డబ్బులు అడిగితే తమ దృష్టికి తేగలరన్నారు. అసలైన నిరాశ్రయులకు కాకుండా వేరే వారికి ఇళ్లు వచ్చినట్లు ఆధారాలు ఉంటే ఫిర్యాదు చేస్తే విచారణకు ఆదేశిస్తామన్నారు. ప్రభుత్వం కేటాయించిన ఇళ్లను ఇతరులకు క్రయవిక్రయాలు చేసినా, అద్దెకు తిప్పినా 6 నెలల తర్వాత సర్వే నిర్వహించి వారి కేటాయింపులను రద్దు చేసి, మరొక అర్హులైన నిరుపేదకు అందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



జనగామ అమ్మ ఫౌండేషన్

జనగామ అక్టోబర్ 2(డిడి9) వార్త



జనగామఈరోజు నూనెముంతల వెంకటనర్సమ్మ బుచయ్య నూనెముంతల జయలక్ష్మి వీరస్వామి నూనెముంతల సోమ నరసయ్య గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా స్మరించుకున్నారుఈ సందర్భంగా జనగామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ గారు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ప్రజలు యువత వారి పుట్టినరోజు పెళ్లిరోజు వారి జ్ఞాపకార్థం సందర్భంగా ఏదైనా కానీ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారుఈ సేవ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, ఎండి అప్రోజు,సిద్ధిరాల చందు, పిట్టల కృష్ణ, కొయ్యడ విశ్వ, తదితరులు పాల్గొన్నారు



ములుగులో ఘనంగా జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవం

ములుగు, డి డి 9 వార్త :

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (TUWJIJU) ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న దేశవ్యాప్త "జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవం" ను పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్, ప్రధాన కార్యదర్శి చిదురాల వాసుదేవ మరియు యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం నుండి గాంధీ పార్క్ వరకు ర్యాలీగా వెళ్లి, గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో TUWJ (IJU) సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అదే విధంగా ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కూడా యూనియన్ సభ్యులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.


జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లు:

1. నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.
2. మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక జాతీయ చట్టం తేవాలి.
3. రద్దు చేయబడిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాల స్థానంలో చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలి.
4. నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి.
5. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు / ఇళ్ల స్థలాలు కేటాయించాలి.
6. జర్నలిస్టులకు ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలి.

నూతన మీడియా కమిషన్:* చివరి ప్రెస్ కమిషన్ 1982లో నివేదిక ఇచ్చింది.బ్రాడ్ కాస్ట్, ఆన్ లైన్ పోర్టల్స్, సోషల్ మీడియా వి పరీతంగా పెరిగిన నేపథ్యంలో యాజమాన్య కేంద్రీకరణ, డిజిటల్ మానిటైజేషన్, నైతిక విలువలను పరిశీలించడానికి కొత్త కమిషన్ అవసరం.

2. భద్రతా చట్టం: దేశవ్యాప్తంగా జర్నలిస్టులు శారీరక దాడులు, వేధింపులు ఎదుర్కొంటున్నారు. భయం లేకుండా విధులు నిర్వర్తించేందుకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకురావాలి.
3. పాత చట్టాల పునరుద్ధరణ: 1955, 1958 వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను కొత్త లేబర్ కోడ్ లు భర్తీ చేయడంతో ఉద్యోగ భద్రత దెబ్బతింది. ఆ రక్షణలను పునరుద్ధరించాలి.
4. వేతన మండలి: మజీదియా వేజ్ బోర్డు ఏర్పాటు అయి రెండు దశాబ్దాలు అయింది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సిబ్బందికి కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి.

ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐజేయు) యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్ ప్రధాన కార్యదర్శి చిదురాల వాసుదేవ సీనియర్ జర్నలిస్టులు కోటేశ్వరరావు,గుర్రం శ్రీధర్, జాలిగాం శ్రీనివాస్, పెండ్యాల ఇందిరా దేవి, దూడబోయిన రాకేష్.ఎనగందుల శంకర్, చుంచు రమేష్, ఆలుగొండ రమేష్ మురళి శివ .సతీష్, బిక్కునూరి.సుమన్. బత్తిని వెంకటేశ్వర్లు. సుమన్ గో ల్కొండ రాజు ఎండి రఫీక్. నాగరాజు రమేష్.హబీబ్ ఖాన్.హరీష్ గౌడ్, పొన్నాల స్వామి, నాగపురి హరినాథ్, కనకం సంజీవ్ ఆవుల ఎంకన్న సతీష్ గౌడ్, బక్కి నవీన్ శ్రీకాంత్ గౌడ్ సీనియర్ జర్నలిస్టు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క, ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనలతో మేడారంలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ విజయవంతం

- **VBG RAM జి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచ్ పీరీల భారతి-వెంకన్న**

తాడ్వాయి డిడి9 వార్త

మేడారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ మహాత్మా గాంధీ గారి 157వ జయంతి సందర్భంగా మేడారం గ్రామ పంచాయతీలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ VBG RAM జి చట్టంపై ప్రజలకు గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి ఇచ్చే హామీ పని దినాలు 100 రోజుల నుండి 125 రోజులకు పెంచారు సత్యం,అహింస,సమానత్వం,అను ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం అని సర్పంచ్ పీరీల భారతివెంకన్న అన్నారు ఈకార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు ఉప సర్పంచ్ ఆలకుంట వనితక్రిష్ణ మాజీ సర్పంచ్ చిడం బాబురావు,కార్యదర్శి శరత్ బాబు , వార్డ్ మెంబర్ సభ్యులు సిద్దబోయిన జనార్దన్,కొక్కెర రమేష్ వసంతరావు,అభ్యుదయ యువజన సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన భోజరాజు , కుర్సం రవి,ఆలం సమ్మారావు,ఆలం రమేష్,అట్టం రమేష్, తదితరులు పాల్గొన్నారు



మంగపేటలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

- **సత్యం.. అహింస.. శాంతి మార్గమే గాంధీజీకి నిజమైన నివాళి: పట్టభద్రుల సంఘం**

మంగపేట,అక్టోబర్02డీడీ9 వార్త

మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని మంగపేట మండల కేంద్రంలో పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మీసేవ కేంద్రం వద్ద గాంధీజీ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గాంధీజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి చేసిన అపారమైన సేవలను, సత్యం-అహింస సిద్ధాంతాలతో ప్రజలను ఏకం చేసిన మహోన్నత కృషిని నాయకులు స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సేవాభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు.

యువతకు గాంధీజీ ఆశయాలను చేరువ చేయాలి

నేటి యువతకు మహాత్మా గాంధీజీ ఆలోచనలు, ఆశయాలను పరిచయం చేయడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావం, ప్రజాసేవా దృక్పథాన్ని మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.


అలాగే ప్రజా సమస్యల పరిష్కారం, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి వంటి అంశాల్లో పట్టభద్రులు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. సమాజ అభివృద్ధిలో విద్యావంతుల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం నాయకులు గాంధర్ల నర్సింగ రావు, రాచకొండ గణేష్, ఏదునూరి రమేష్ తదితరులు పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.



మినీ జాతరలో వ్యాపారులకు వేళాయె..!

- **పీఈఎస్ఏ గ్రామసభ తీర్మానంతోనే జాతరలో షాపుల ఏర్పాటు**
- **పూజారులు, మహిళలు, యువత సమక్షంలో ఏకగ్రీవ నిర్ణయం**

ఏటూరునాగారం క్రైం, డి.డి 9 వార్త.అక్టోబర్ 02:



లక్షలాది మంది భక్తులు తరలివచ్చేములుగు జిల్లా మేడారం మినీ జాతరకు వేళాయె. జాతర సందర్భంగా కొబ్బరి, బెల్లం,లిక్కర్,పసుపు,కుంకుమ, కూల్‌డ్రింక్స్,దేవతా సామాగ్రి తదితర వస్తువుల అమ్మకాలకు వివిధ రకాల షాపులు ఏర్పాటు కానున్నాయి.అయితే ఈసారి షాపుల ఏర్పాటు,నిర్వహణ విషయంలో పీఈఎస్ఏ గ్రామసభ నిర్ణయానికే ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.మేడారంలో సర్పంచ్ పీర్ల భారతీ అధ్యక్షతన జరిగిన పీఈఎస్ఏ గ్రామసభలో జాతరలో ఏర్పాటు చేసే షాపులపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామసభ తీర్మానం,పీఈఎస్ఏ కమిటీ అనుమతి ఉన్న వారికి మాత్రమే జాతరలో షాపులు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు.గతంలో జాతర సమయంలో షాపుల నిర్వహణలో జరిగిన పరిణామాల కారణంగా ఆదివాసీ మహిళలు,పూజారులు, గ్రామపంచాయతీ నష్టపోయిన పరిస్థితులు పునరావృతం కాకుండా ఇకపై షాపులపై అజమాయిషీ పీఈఎస్ఏ గ్రామసభ పరిధిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.


పూజారుల సూచనలు,గ్రామపంచాయతీ, పీఈఎస్ఏ కమిటీ సభ్యులతో చర్చించిన అనంతరం మాత్రమే షాపుల ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలని తీర్మానించారు. పీఈఎస్ఏ కమిటీ అనుమతి, గ్రామసభ తీర్మానం,ఆమోదం లేని వారు జాతరలో ఎలాంటి షాపులు ఏర్పాటు చేసుకునేందుకు అర్హులు కారని స్పష్టం చేశారు. జాతరలో కొబ్బరి,బెల్లం,లిక్కర్,పసుపు, కుంకుమ, కూల్‌డ్రింక్స్,దేవతా సామాగ్రి తదితర వస్తువుల విక్రయాలకు సంబంధించిన షాపుల నిర్వహణ కూడా గ్రామసభ నిర్ణయాలకు అనుగుణంగానే ఉండాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సర్పంచ్ పీర్ల భారతీ,ఉప సర్పంచ్ వెంకన్న,పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, మునేందర్,కొక్కెర కృష్ణయ్య, స్వామి, వసంతరావు, సురేందర్,సమ్మయ్య, అభ్యుదయ సంఘం బోజారావు, జనార్దన్,వెంకన్న, శ్రీనివాస్, మహిళలు, పీఈఎస్ఏ అధ్యక్షులు సిద్ధబోయిన నర్సింగరావు,వివిధ షాపుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

చర్ల, అక్టోబర్ 2 (డిడి 9 వార్త)

చర్లలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మ గాంధీ అహింస, శాంతి మార్గాలను దేశ ప్రజలకు చూపించి స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గుండేపూడి భాస్కరావు, మడకం పద్మ, లంక రాజు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మచ్చ రాజ, సుధాకర్, పుగాకు సత్తిబాబు, భాస్కర్, నర్సింహా మూర్తి, దారిశెట్టి బ్రదర్స్, పవన్, పొగళ్ల రాము, హరిబాబు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



అమరుడి ఫొటోలతో రాజకీయం చేస్తారా?

- **నల్లాల కుమారస్వామి పేరుతో ఓట్లు దండుకోవడం ఆపండి**
- **ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి చిట్టీమల్ల సమ్మయ్య సూటి ప్రశ్న**

మంగపేట అక్టోబర్02డీడీ9 వార్త

అమరుడు, ములుగు జిల్లా నాయకుడు నల్లాల కుమారస్వామి ఫొటోలను ఫ్లెక్సీలపై పెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూడటం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు చిట్టీమల్ల సమ్మయ్య కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

"బ్రతికున్నప్పుడు అవమానం.. చనిపోయాక ఫొటోలతో రాజకీయం!"

నల్లాల కుమారస్వామి బ్రతికున్న సమయంలో ఆయన రాజకీయ ప్రాధాన్యతను దెబ్బతీయాలని ప్రయత్నించి, ఆయన మరణించిన తర్వాత ఆయన కుటుంబాన్ని రాజకీయంగా ఉపయోగించుకున్నారని సమ్మయ్య ఆరోపించారు.

"ములుగులో పెద్ద దిక్కుగా నిలిచిన నల్లాల కుమారస్వామి కి కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న గౌరవం ఇదేనా?" అని ఆయన ప్రశ్నించారు.

మున్సిపల్ చైర్మన్ హామీ ఏమైంది?

మున్సిపల్ ఎన్నికల సమయంలో కుమారస్వామి కుటుంబ సభ్యులను ముందుకు తీసుకువచ్చి, వారిని మున్సిపల్ చైర్మన్ చేస్తామని నమ్మించి, చివరకు టీడీపీకి చెందిన వ్యక్తికి చైర్మన్ పదవి కట్టబెట్టారని సమ్మయ్య ఆరోపించారు.

"కుమారస్వామి కుటుంబాన్ని రాజకీయంగా ఉపయోగించుకుని చివరకు మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా?" అంటూ ఆయన కాంగ్రెస్ జిల్లా నాయకత్వాన్ని నిలదీశారు.

కళ్యాణలక్ష్మిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి సూటి ప్రశ్న

పేద ఆడబిడ్డలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని సమ్మయ్య డిమాండ్ చేశారు. కోర్టు వ్యవహారంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించకుండా, అదనపు తులం బంగారం ఇవ్వాల్సి వస్తుందంటూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు.

"లక్ష రూపాయలు + తులం బంగారం వెంటనే ఇవ్వాలి"

"పేద ఆడబిడ్డల సంక్షేమంతో రాజకీయాలు చేయకండి. కళ్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం హామీని వెంటనే అమలు చేయాలి. పేద కుటుంబాల ఆశలను నిరాశపరిస్తే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుంది" అని సమ్మయ్య అన్నారు.

"కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీలో స్థానం ఎక్కడ?"

ములుగు జిల్లాలో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు, నాయకుల పరిస్థితిపై జిల్లా నాయకత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ములుగు జిల్లాలో ఏ మండలంలో అసలైన కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి పూర్తి స్థాయి ప్రాధాన్యత ఉందో ఒక్కసారి ఆలోచించండి. కష్టపడి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను పక్కనపెట్టి రాజకీయాలు నడపడం ఎంతవరకు న్యాయం?" అని ప్రశ్నించారు.

ఫ్లెక్సీలకు దండలు కాదు.. కుటుంబానికి న్యాయం చేయాలి!"

ఫొటోలకు దండలు వేసి, ఫ్లెక్సీలకు నమస్కారాలు చేస్తే నాయకుడికి గౌరవం ఇచ్చినట్లు కాదని సమ్మయ్య అన్నారు.

"నాయకుడు బ్రతికున్నప్పుడు ఆయనను గౌరవించాలి. ఆయన మరణించిన తర్వాత ఆయన పేరును రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం గౌరవం కాదు" అని వ్యాఖ్యానించారు.



ములుగు ప్రజలు అన్నీ గమనిస్తున్నారు

నల్లాల కుమారస్వామి కుటుంబానికి జరిగిన అన్యాయం, కాంగ్రెస్ కార్యకర్తలకు జరుగుతున్న పరిణామాలు, పేదల సంక్షేమ పథకాలపై ప్రభుత్వ వైఖరి ఇవన్నీ ములుగు జిల్లా ప్రజలు గమనిస్తున్నారని సమ్మయ్య అన్నారు.

"ఫొటోలు, ఫ్లెక్సీలు పెట్టినంత మాత్రాన ప్రజల విశ్వాసం దక్కదు. చేసిన పనులే రాజకీయాలకు కొలమానం. ములుగు ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. సమాధానం చెప్పాల్సిన రోజు దగ్గరలోనే ఉంది" అని చిట్టీమల్ల సమ్మయ్య హెచ్చరించారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు టీయూడబ్ల్యూజే–ఐజేయూ వినతి.

మణుగూరు. అక్టోబర్ 2 (డి డి 9వార్త)

కేంద్ర కమిటీ పిలుపు మేరకు, టీయూడబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర కమిటీ ఆదేశాల ప్రకారం పినపాక నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందజేశారు. మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే-ఐజేయూ ప్రతినిధులు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు సమాజంలో జరుగుతున్న వివిధ పరిణామాలను నిరంతరం ప్రజల ముందుకు తీసుకువస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, వృత్తిపరమైన సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన ఇబ్బందులు, స్థానికంగా ఎదురవుతున్న సమస్యలతో పాటు జర్నలిస్టులకు అవసరమైన సదుపాయాలు, సంక్షేమ చర్యలు, వృత్తిపరమైన భద్రతకు సంబంధించిన అంశాలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులు తమ వృత్తి బాధ్యతలను నిర్వహిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జర్నలిస్టులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిశీలించి, అవసరమైన అంశాలను ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పినపాక నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి, తన పరిధిలో ఉన్న అంశాలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం కల్పించేలా అవసరమైన సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) పినపాక ప్రింట్ మీడియా డివిజన్ కమిటీ అధ్యక్షుడు పిండిగా వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు మార్త శ్రీనివాసరావు, డివిజన్ ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి, కోశాధికారి ననప భరత్, సహాయ కార్యదర్శి కనుకు రమేష్, సీనియర్ నాయకులు ఈరెల్లి కిషోర్, మల్లిడి భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు బిల్లా నాగేందర్, తోట అశోక్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ కమిటీ కార్యదర్శి జిన్నే ఉపేందర్, కోశాధికారి రవి కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసరి వెంకట్, కమిటీ సభ్యులు శ్రీరామ్ బృహస్పతి, కొల్లు నాగేశ్వరరావు, నక్క సురేష్, వుల్లోజు బాబూరావు, జిల్లేపల్లి ప్రకాష్, యూనియన్ సభ్యులు కీసర సుధాకర్ రెడ్డి, కట్ట శ్రీను, ముక్కు మహేష్ రెడ్డి, దుర్గం ప్రేమ్ కుమార్, పందెం గంగరాజు, సురేంద్ర రెడ్డి, తూము సత్యం, సుధీర్, గద్దల ఏడు కొండలు, అన్నెబోయిన సతీష్, ఏకాంబరం, కూరపాటి సతీష్, సాబీర్ పాషా, నాగార్జున చారి, కంభంపాటి రాజేంద్రప్రసాద్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, మురళి, మల్లిడి లోకేష్, మిట్టపల్లి శ్యామ్, ప్రేమ్, అక్కినపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





శ్రీ కుంకుమేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

- **ఆలయ కమిటీ సేవా దృక్పథంతో పనిచేయాలి**
- **రూ.5 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**
- **4.11 ఎకరాల ఆలయ భూమి సాధించాం**

పరకాల, అక్టోబర్ 02, డి డి 9వార్త

హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలోని శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి ప్రభుత్వం,ప్రజాప్రతినిధుల సహకారంతో మరింత కృషి చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావుతో పాటు కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు తమ పదవులను లాభాపేక్షతో కాకుండా సేవా దృక్పథంతో,భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సమష్టిగా పనిచేయాలని అన్నారు.శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ.5 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ఆలయానికి సంబంధించిన 4.11 ఎకరాల భూమిని కూడా సాధించామని పేర్కొన్నారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు అన్ని విధాలా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే మహారుద్రయాగం,హిందూ సమ్మేళనం,కార్తీక మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఇటీవల కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వారిని కలిసి ఆలయ కుంభాభిషేక కార్యక్రమ నిర్వహణపై చర్చించినట్లు చెప్పారు. త్వరలోనే కుంభాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు.శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామివారి ఆశీస్సులు పరకాల నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వైద్యుల టీమ్ వర్క్‌తో మూడు ప్రాణాలకు పునర్జన్మ...!

- **అర్ధరాత్రి అత్యవసర తరలింపు..**
- **భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో విజయవంతమైన సిజేరియన్**
- **సకాలంలో స్పందించిన వైద్యులు, 108 సిబ్బందికి సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి అభినందనలు**

మణుగూరు.అక్టోబర్ 2(డి డి 9వార్త)

అర్ధరాత్రి వేళలో ఎదురైన అత్యవసర ప్రసవ పరిస్థితిలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, 108 సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి తల్లి, శిశువుల ప్రాణాలను కాపాడేందుకు చేసిన కృషి అభినందనీయమని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి పేర్కొన్నారు.

మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని విప్పలగుంపు గ్రామానికి చెందిన బాడిష భీమా, (భర్త రమేష్) గర్భిణిగా మణుగూరు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో మొదటి శిశువు సాధారణ ప్రసవం ద్వారా జన్మించినట్లు తెలిపారు.

అయితే రెండో శిశువు ప్రసవం విషయంలో పరిస్థితి క్లిష్టంగా మారడంతో వైద్యులు అప్రమత్తమయ్యారు. సమయం వృథా చేయకుండా మెరుగైన అత్యవసర వైద్య సేవల కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించాల్సిన అవసరాన్ని గుర్తించారు.

రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో మణుగూరు 100 పడకల ఆసుపత్రి నుంచి 108 అత్యవసర వాహనం ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి గర్భిణిని తరలించారు. అర్ధరాత్రి సమయంలో అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని 108 సిబ్బంది వేగంగా స్పందించడంతో పాటు, భద్రాచలం వైద్య బృందం కూడా ముందస్తు సమన్వయంతో చికిత్సకు సిద్ధమైనట్లు కర్నే రవి తెలిపారు.

భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో వైద్య బృందం పరిస్థితిని పరిశీలించి అత్యవసరంగా సిజేరియన్ నిర్వహించినట్లు తెలిపారు. తద్వారా తల్లి, రెండో శిశువుకు అవసరమైన వైద్య చికిత్స అందించగలిగారని పేర్కొన్నారు.

ఒకవైపు మొదటి శిశువు జననం, మరోవైపు రెండో శిశువు కోసం అత్యవసర వైద్య చర్యలు అవసరమైన సమయంలో వైద్యుల మధ్య జరిగిన సమన్వయం కీలకంగా మారిందని ఆయన అన్నారు.

మణుగూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముడిగొండ రామకృష్ణ, ప్రవంతి సిస్టర్‌తో పాటు మణుగూరు, భద్రాచలం వైద్య సిబ్బంది తీసుకున్న సకాల నిర్ణయాలు అభినందనీయమని రవి పేర్కొన్నారు.

అత్యవసర సమయంలో 108 సిబ్బంది అందించిన సేవలు కూడా ప్రత్యేకంగా ప్రశంసించదగ్గవని అన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణులకు అత్యవసర సమయంలో 108 సేవలు ఎంతో కీలకంగా నిలుస్తున్నాయని తెలిపారు.

"ఒక్క క్షణం ఆలస్యం జరిగినా పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉన్న సమయంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, 108 బృందం సమన్వయంతో స్పందించడం అభినందనీయం" అని కర్నే రవి అన్నారు.

ప్రాణాపాయ పరిస్థితుల్లో వైద్య సేవలు అందించే ప్రతి వైద్యుడు, నర్సు, అత్యవసర వాహన సిబ్బంది సేవలను సమాజం గుర్తించి గౌరవించాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా డాక్టర్ మల్లేష్, మణుగూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ, ప్రవంతి సిస్టర్, 108 సిబ్బందికి సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వైద్యుల సమన్వయం.. 108 సేవల వేగం.. సకాలంలో చికిత్స — ఒక కుటుంబానికి ఆనందాన్ని అందించాయి.



ఆనందపురం గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత..

- **వి.బి.జి. రాంజీ గ్రామసభలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం.**

మణుగూరు. అక్టోబర్ 2(డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం లోని ఆనందపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో గత గ్రామసభలో గుర్తించిన అభివృద్ధి పనులకు ఆమోదం పొందేందుకు వి.బి.జి. రాంజీ గ్రామసభను సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు.


గ్రామసభలో గ్రామ ప్రజల అవసరాలు, గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన పలు పనులపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణం, మిగిలిపోయిన మట్టి రోడ్ల స్థానంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు.

అదేవిధంగా గ్రామంలోని ప్రతి ఇంటికి మరియు ప్రభుత్వ భవనాలకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి, వర్షపు నీటిని భూగర్భ జలాల పెంపునకు వినియోగించుకోవాలని ప్రతిపాదించారు. అలాగే రైతులకు ఉపయోగకరంగా ఫారం పాండ్ల నిర్మాణం, సాగునీటి అవసరాల కోసం నూతన పంట కాలువల ఏర్పాటు వంటి పనులు కూడా చేపట్టాలని గ్రామసభలో చర్చించారు.ఇవే కాకుండా వి.బి.జి. రాంజీ పథకం కింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి, సంబంధిత శాఖల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి, వాటి అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామసభలో నిర్ణయించారు.ఈ సందర్భంగా గౌరవ సర్పంచ్ ముర్రం సమ్మయ్య మాట్లాడుaమా ప్రధాన లక్ష్యం. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తాం. ప్రతి ఇంటికి మరియు ప్రభుత్వ భవనానికి ఇంకుడు గుంతలు, రైతులకు ఫారం పాండ్లు, పశువులకు షెడ్లు, మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాం. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి, అశ్వాపురాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం" అని తెలిపారు.

గ్రామ ప్రజల ప్రాథమిక అవసరాలు, మౌలిక వసతులు, వ్యవసాయం, పారిశుధ్యం, తాగునీరు, పశుసంవర్ధక రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనులను దశలవారీగా చేపట్టేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవన బోయిన మహేష్, వార్డు మెంబర్లు కంగాల వీరస్వామి, ముర్రం సత్యనారాయణ, సిద్ది రవికుమార్, కూటల దుర్గ, పెద్ద బోయిన సౌందర్య మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామసభను విజయవంతం చేశారు.







బహుజనులారా ఛలో వరంగల్... బీఎస్పీ పిలుపు

చర్ల. అక్టోబర్ 2 (డిడి 9 వార్త)

చర్ల మండల కేంద్రంలో శుక్రవారం సామాజిక బహుజన రాజకీయ పితామహుడు బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం 20వ వర్ధంతి సందర్భంగా ఛలో వరంగల్ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యాసం సిద్ధార్థపూలే మాట్లాడుతూ మహనీయులు జ్యోతిరావు పూలే, అంబేద్కర్ లు కలలు కన్న బహుజన రాజ్యాధికార స్వప్నాన్ని తన భుజస్కంధాలపై వేసుకొని తన జీవిత కాలాన్ని మొత్తం బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ కులాలకు బహుజన్ సమాజ్ పార్టీ అనే రాజకీయ వేదికను ఏర్పాటు చేసి ఓట్లు మావి సీట్లు మీవా అనే స్లోగన్ తో అగ్రకుల రాజకీయ పోకడను మార్చి ఈ దేశంలో ఓటర్లు గానే ఉంటున్న బహుజనుల రాజకీయ ఆలోచన విధానాన్ని మార్చి మన ఓటు మనమే వేసుకొని చట్ట సభల్లోకి వెళ్లే మార్గాన్ని చూపిన రాజకీయ దిక్సూచి మహనీయులు కాన్షిరాం అని తెలియజేశారు. అదేవిధంగా ఆ మహనీయుడు కాన్షిరాం 20వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 9 న వరంగల్, హైద్రాబాద్ కేంద్రాలలో బహిరంగ సభను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మన జిల్లా నుండి విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు, యువత, అణగారిన పేద ప్రజలు పాల్గొని బహుజన రాజ్యాధికార సాధన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ అధ్యక్షుడు చెన్నం మోహన్ రావు, జిల్లా ఇ.సి మెంబర్ వీసంపల్లి నర్సింహా రావు, చర్ల మండల అధ్యక్షులు పాయల మోహన్ రావు, ధ్రువ నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం ..

- **సత్యం, అహింస, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..**
- **బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు..**

అక్టోబర్ 2:డిడి9 వార్త వెంకటాపురం.



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వెంకటాపురం మండలంలో జాతిపిత మహాత్మా గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా గంప రాంబాబు మాట్లాడుతూ.. సత్యం, అహింస, స్వేచ్ఛ కోసం మహాత్మా గాంధీజీ చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, గ్రామీణ ప్రాంతాల్లో సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేaగాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా, ఆయన సిద్ధాంతాలను ప్రజల జీవితాల్లో ఆచరణలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జాగిరి శివాజీ, శాంతిమూర్తి, మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్, యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని, వేల్పూరి రవి, కిరణ్, ఎక్కిబోయిన సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య.. కేసు నమోదు

సెప్టెంబర్ 02 డిడి9 వార్త వెంకటాపురం.



వెంకటాపురం మండలం సుడుబాక గ్రామం తోగుబోరు ప్రాంతానికి చెందిన సోడి సోమయ్య (42) మద్యం వ్యసనంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల వివరాల ప్రకారం.. సోమయ్య కొంతకాలంగా మద్యానికి బానిసై, కూలీ పనుల ద్వారా వచ్చిన డబ్బులను మద్యం సేవించేందుకు ఖర్చు చేస్తూ కుటుంబ సభ్యులతో తరచూ గొడవపడేవాడు. అక్టోబర్ 1 రాత్రి సుమారు 8 గంటల సమయంలో మద్యం సేవించి ఇంటికి వచ్చిన సోమయ్య, మరింత మద్యం తాగేందుకు డబ్బులు కావాలని భార్యతో గొడవపడి మద్యం మత్తులో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. అనంతరం ఇంటికి తిరిగి రాలేదు.

అక్టోబర్ 2 ఉదయం కుటుంబ సభ్యులు ఇంటి వెనుక ప్రాంతంలో చూడగా, చింత చెట్టు కొమ్మకు తాడుతో వేలాడుతూ సోమయ్య మృతిచెందిన స్థితిలో కనిపించాడు. గతంలో కూడా మద్యం మత్తులో ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంకటాపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- **గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు..**
- **శాంతినిలయంలో దివ్యాంగ చిన్నారులకు పండ్ల పంపిణీ**

బోనకల్,అక్టోబర్ 2, (డీడీ9 వార్త):



జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని బోనకల్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాత పోలీస్‌స్టేషన్ సెంటర్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చెడే వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు కటకం శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు, రావినూతల సర్పంచ్ బధ్రు నాయక్, బీజేపీ నాయకుడు జి. నాగేశ్వరరావు, సీపీఎం మండల నాయకుడు దొండపాటి నాగేశ్వరరావు తదితరులు గాంధీజీ సేవలను స్మరించుకున్నారు.

అనంతరం శాంతినిలయంలోని దివ్యాంగ చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. గాంధీజీ చూపిన అహింస, మానవతా విలువలను ఆచరణలో కొనసాగించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. గాంధీ జయంతిని కేవలం నివాళులకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమంతో నిర్వహించడం ద్వారా సమాజానికి మానవతా సందేశాన్ని అందించామని తెలిపారు.

కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు గుర్రం పూర్ణచంద్రరావు, రంగా జనార్దన్, గెల్లా ఉదయ్, మిట్టపల్లి మల్లికార్జున్, బచ్చు వెంకటేశ్వరరావు, చుండూరి శ్రీనివాసరావు, పులకండం శ్రీనివాసరావు, చవట హరి, గుర్రం మణికంఠ, రాయపూడి శ్రీనివాసరావు, చెన్నా సుధీర్, చెన్నా భాను, కలవల లక్ష్మీనారాయణ, పల్లబోతుల గోపి, తెల్లాకుల శ్రీనివాసరావు, వెచ్చా సీతారాములు తదితరులు పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించడంతో పాటు దివ్యాంగ చిన్నారులకు పండ్ల పంపిణీ చేపట్టడాన్ని పలువురు అభినందించారు.

కాంగ్రెస్‌కు నుంచి బీఆర్ఎస్‌లోకి పలు కుటుంబాల చేరిక

- **బీఆర్ఎస్‌లో చేరిన అమిరేసి వంశీ, అక్కినపల్లి వినోద్ కుటుంబాలు**

బోనకల్,అక్టోబర్ 2,డీడీ 9 వార్త):

బోనకల్ మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన అమిరేసి వంశీ, అక్కినపల్లి వినోద్ కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

తెలంగాణ సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు నడిపిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంపై విశ్వాసంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేసిన కృషి తమను ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ బోనకల్ మండల సమన్వయకర్త బంధం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ కొనసాగుతోందని, గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీలోకి చేరుతున్న ప్రతి కుటుంబానికి సముచిత గౌరవం కల్పిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని తెలిపారు.

ముష్టికుంట్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

బీఆర్ఎస్‌లోకి మరింత మంది చేరికలకు సన్నాహాలు

గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన కేడర్ ఉందని, రానున్న రోజుల్లో మరింత మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముష్టికుంట్ల గ్రామంలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు దోప్ప కృష్ణ, మండల నాయకులు షేక్ హుస్సేన్, 5వ వార్డు సభ్యుడు షేక్ ఇబ్రహీం, సీనియర్ నాయకులు చల్లి ప్రసాద్, నజీర్, బాలు శ్రీను, ఎస్.కె. జానీ, దోప్ప ప్రసాద్, కొట్టే నరేష్, కొట్టే సునీల్, బంధం రంగా, బొడ్డుపల్లి కొండ, బొడ్డుపల్లి సాయి, ఎస్.కె. కాసిం, ధారగానీ ఆదినారాయణ, పండగ గోపాలరావు, జాన్ పాషా, జావిద్, నాగుల మీరా, ఆరిఫ్, వల్లపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఉస్మానియా వేదికగా మాదిగ విద్యార్థుల మహాసభ

- **అక్టోబర్ 6న ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ప్రతినిధుల సభ**

బోనకల్,అక్టోబర్ 2, డీడీ9 వార్త:

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో అక్టోబర్ 6న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విద్యార్థుల ప్రతినిధుల మహాసభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మహాసభకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విద్య, ఉద్యోగాలతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్రనాయకులు చిలక నాగరాజు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశ నుంచే సమాజంలోని అసమానతలను అర్థం చేసుకుని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు విద్య, ఉద్యోగ రంగాల్లో రాణించడంతో పాటు సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీని ఎన్నుకున్నారు. కళాశాల అధ్యక్షుడిగా గద్దల సాత్విక్‌ను నియమించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కోట హనుమంతరావు, మండల అధికార ప్రతినిధి మంద వినోద్, విద్యార్థులు నాగ వరుణ్, మహాలక్ష్మి, శ్రావణి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



గుడిసెలోన బడి.. పక్కభవనం కోసం హీరో సంజోష్ కృషి..

సెప్టెంబర్ 02 డిడి9 వార్త వెంకటాపురం.

వెంకటాపురం మండలం మొట్లగూడెం గ్రామంలో గుడిసెలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయించేందుకు హీరో సంజోష్ ప్రత్యేక చొరవ చూపారు. గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలతో కలిసి ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవ్ IASను కలిసి పాఠశాలకు నూతన భవనం అవసరాన్ని వివరించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, DEO సిద్ధార్థ్ రెడ్డి నుంచి వివరాలు తీసుకుని నిర్మాణ పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అక్టోబర్ లేదా నవంబర్‌లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి భవనం అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నిస్తామని DEO హామీ ఇచ్చారు.

అలాగే సంజూష్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని హీరో సంజోష్ తెలిపారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. విద్యార్థులు కోరిన బీరువా, ఫ్యాన్, ట్యూబ్‌లైట్లను స్పాన్సర్ చేశారు. విద్యార్థుల చదువుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హీరో సంజోష్ హామీ ఇచ్చారు. గుడిసెలో కొనసాగుతున్న పాఠశాలకు నూతన భవనం కోసం హీరో సంజోష్ చేస్తున్న కృషిపై గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

జాతిపిత గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘననివాళి..

- **గాంధీ- శాస్త్రీల జీవితం దేశానికి అంకితం.... డిసిసి అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న.**

మణుగూరు. అక్టోబర్ 2 (డి డి 9వార్త)

భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి మరియు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని కొత్తగూడెం పట్టణం లోని విద్యానగర్ కాలనీలో ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

గాంధీ శాస్త్రి ల నిలువెత్తు చిత్రపటాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ నేతలు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న,టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు మాట్లాడుతూ.. అహింస సిద్ధాంతకర్తగా శాంతి సామరస్యం తో దేశానికి స్వతంత్రం సాధించి ప్రపంచం గర్వపడే విధంగా భారత జాతికి జాతిపితగా నిలిచిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. అదేవిధంగా జై జవాన్ జై కిసాన్ దేశానికి అన్నం పెట్టే రైతన్నలు వారి సంక్షేమం అదేవిధంగా దేశాన్ని రక్షించే సైనికులు వారి బాగోగులు కోసం దేశం యావత్తు అండగా నిలవాలని నినదించిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని కొనియాడారు.వారి సేవలను వారిని దేశ ప్రజలు ఎప్పటికీ మర్చి పోరని దేశ ప్రజల గుండెల్లో ఎప్పుడు వారు వేగుచుక్కలై వెలుగుతూనే ఉంటారని నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్,జిల్లా డిసిసి అధికార ప్రతినిధి వై. శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, జిల్లా కార్యదర్శి ఆంతోటి పౌలు తదితరులు నివాళులు అర్పించారు.



బావ అంతక్రియలకు వెళుతూ. బామ్మర్ది అనంత లోకాలకు.

అదిలాబాద్ జిల్లా తలమడుగు (డిడి 9 వార్త)



తలమడుగు మండలం కోడత్ గ్రామానికి చెందిన జానీ రవీందర (38). రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. బావ (అక్క భర్త) చనిపోయాడని. జైనథ్ గ్రామానికి అంతక్రియలకు వెళుతూ. కోడత్ గ్రామ శివారులో. గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. మృతునికి భార్య రూప (33) కొడుకు సాత్విక్ (13) మరియు కూతురు సాత్విక (7) లు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఘటన స్థలం ఇరు మండలాలకు (తలమడుగు) (తాంసీ) సంబంధించిన ఉండటం వల్ల. ఇరు మండలాల పోలీస్ అధికారులు రావాల్సి ఉంటుందని. స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

గాంధీజీకి ఘన నివాళి

జనగామ అక్టోబర్ 1(డిడి 9వార్త)బ్యూరో

రఘునాతపల్లి మండల పరిధిలోని పత్తేషాపూర్ గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా పత్తే షాపూర్-ఇబ్రహీంపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పబ్బ వీరనారాయణ, ఉపాధ్యక్షుడు కాసం శ్యాంసుందర్, శేఖర్, కృష్ణ, వీరేష్, నవీన్, బాలకృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





" గ్రామసభకు గ్రామస్తులే కరువు "

- గ్రామసభపై సరైన ప్రచారమేది..?
- నామమాత్రంగా భద్రాచలంలో గ్రామసభ
- ఎమ్మెల్యే వచ్చినా.. హాజరుకాని వివిధ శాఖల అధికారులు
- ఖాళీ కుర్చీల మధ్యే 'వికసిత్ గ్రామ పంచాయతీ' ప్రత్యేక గ్రామసభ
- ప్రచారం లేకపోవడంపై వార్డు సభ్యుల అసహనం

భద్రాచలం , అక్టోబరు 2 (డిడి9 వార్త

భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన 'వికసిత్ గ్రామ పంచాయతీ' ప్రత్యేక గ్రామసభ నామమాత్రంగా సాగింది. గ్రామసభ నిర్వహణపై పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేయక పోవడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కాలేదు. దీంతో గ్రామసభ కోసం ఏర్పాటు చేసిన కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. పంచాయతీ సిబ్బంది మాత్రమే అక్కడ కనిపించారు.

గ్రామసభకు ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంపై వార్డు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్తుల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన గ్రామసభను ఇలా నామమాత్రంగా నిర్వహించడం ఏమిటని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. గ్రామసభపై ముందుగా విస్తృత ప్రచారం నిర్వహించి ఉంటే ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే వారని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే వచ్చినా.. అధికారుల జాడేది?

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గ్రామసభకు హాజరైనప్పటికీ వివిధ శాఖలకు చెందిన కొందరు అధికారులు గైర్హాజరయ్యారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు గ్రామసభ వేదికగా ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో లేక పోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు.

గ్రామసభ కోసం పెద్ద సంఖ్యలో కుర్చీలు ఏర్పాటు చేసినప్పటికీ ప్రజల హాజరు లేక పోవడంతో అవన్నీ ఖాళీగా కనిపించాయి. దీంతో గ్రామసభ నిర్వహణ తీరుపై పలు ప్రశ్నలు తలెత్తాయి.

మరోసారి పకడ్బందీగా నిర్వహిస్తాం

గ్రామసభకు ప్రజలకు, అధికారులకు సరైన సమాచారం అందకపోవడంపై వార్డు సభ్యులు పంచాయతీ అధికారులను నిలదీశారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు స్పందిస్తూ.. భవిష్యత్‌లో నిర్వహించే గ్రామసభకు ముందుగానే పట్టణ ప్రజలకు, సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందిస్తామని తెలిపారు. అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని గ్రామసభను పకడ్బందీగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామసభలో హాజరైన పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే, అధికారులు హామీ ఇచ్చారు.



గాంధీ, శాస్త్రి ఆశయాలు స్ఫూర్తిదాయకం

- భద్రాచలం ఎంవీఐ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

భద్రాచలం టౌన్ ,
అక్టోబరు 2 (డీ డీ 9 వార్త)



మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంవీఐ సంగం పుల్లయ్య ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవీఐ సంగం పుల్లయ్య మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన సేవలు, ఆయన పాటించిన విలువలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల పరిరక్షణకు ఐక్య పోరాటం

- ఢిల్లీ ఆందోళనను జయప్రదం చేయాలి
- టీజీయూఈఈయూ రాష్ట్ర నాయకులు బొల్లి వెంకటరాజు

భద్రాచలం టౌన్ ,
అక్టోబరు 2 (డీ డీ 9 వార్త)

విద్యుత్ సంస్థలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగిస్తూ పరిరక్షించాలని, కార్మికుల హక్కులను హరించే నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని టీజీయూఈఈయూ, సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. భద్రాచలంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో ప్రభుత్వ సంస్థల పాత్రను తగ్గించి ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు ప్రాధాన్యం కల్పించే విధానాలను వ్యతిరేకించాలని కోరారు. విద్యుత్ రంగం ప్రజా అవసరాలకు అనుగుణంగా పనిచేయాల్సిన రంగమని, ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థలను ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లే ప్రయత్నాలను ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ఐక్యంగా అడ్డుకోవాలని అన్నారు. డిసెంబరు 1, 2, 3 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాన్ని విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టీజీయూఈఈయూ, ఎన్ పీడీ సీఎల్ కంపెనీ కార్యదర్శి బొల్లి వెంకటరాజు పిలుపునిచ్చారు. కార్మికులు ఎన్నో ఏళ్ల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కొత్త కార్మిక చట్టాల వల్ల ఉద్యోగ భద్రత, వేతనాలు, పని పరిస్థితులు, కార్మిక హక్కులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకుని కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి, టీజీయూఈఈయూ జిల్లా గౌరవ అధ్యక్షులు కొలగాని రమేష్ , జిల్లా అధ్యక్షులు కునూరాజు శ్రీనివాస్ , కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి పులి గణేష్ ,భద్రాచలం డివిజన్ అధ్యక్షులు వర్మ, కార్యదర్శి పదిలం శ్రీనివాస్ తో పాటు పలువురు నాయకులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.




జర్నలిస్టుల భద్రత కోసం జాతీయ చట్టం తీసుకురావాలి

- జర్నలిస్టులకు హెల్త్ కార్డు మంజూరు చేయాలి
- జర్నలిస్టు పిల్లలకు పాఠశాల ఫీజులో 50% రాయితీ కల్పించాలి
- జర్నలిస్టులకు పక్క గృహాలు మంజూరు చేయాలి
- జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కఠినమైన శిక్షలు అమలు చేయాలి
- టీయూడబ్ల్యూజే (ఐజెయు) భద్రాచలం డివిజన్ & పట్టణ కమిటీల డిమాండ్స్

భద్రాచలం టౌన్, అక్టోబర్ 02 (డీ డీ 9 వార్త)

జర్నలిస్టులపై దాడులు, అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమం కొరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా నేడు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ (IJU) యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జిల్లాలు, నియోజకవర్గాల వారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా భద్రాచలం డివిజన్, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.వి. రమణ రెడ్డి, జిలా ఆర్గనైజింగ్ కార్యదర్శి సోముల గిరి ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అక్క దనుండి పాత మార్కెట్ వరకు జర్నలిస్టులు అందరూ ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం అందజేశారు....ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.వి. రమణ రెడ్డి, భద్రాచలం పట్టణ అధ్యక్షులు విజ్జి గిరి రాజా కిరణ్ మాట్లాడుతూ.... జర్నలిస్టులకు రక్షణ కల్పించడానికి నూతన మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని, పాత్రికేయుల భద్రత కోసం జాతీయచట్టం తీసుకరావాలని, రద్దు చేయబడిన వర్కింగ్ జర్నలిస్టు చట్టాల క్రింద చట్టబద్దమైన హక్కులను పున:రుద్ధ రించాలని, కొత్త వేతన మండలి ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, సొంతింటి కల కలగానే మిగిలిపోతుందని ఇకనైనా ప్రభుత్వాలు మేల్కొని జర్నలిస్టులకు పక్క గృహాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు పాఠశాల ఫీజులో 50% రాయితీ కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకురావాలని కోరారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కమిటీ సభ్యులు బివి రమణారెడ్డి, ఆర్గ నైజింగ్ కార్యదర్శి సోముల గిరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు రాజా కిరణ్, కోశాధికారి నాయుడు



ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ప్రభుదాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రం శెట్టి కృష్ణ, మదర్ ,నియోజకవర్గ కమిటీ కోశాధికారి రాము, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ కమిటీ కార్యదర్శి జయరాం కోశాధికారి బి బాల కిరణ్, యూనియన్ సీనియర్ నాయకులు జ్ఞానేందర్, సోమ రైతు శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పిల్లి రాజు, ప్రేమ్ కుమార్, దిలీప్ కుమార్, బాబు నాయుడు, జగన్ ప్రదీప్, మున్నా, వెంకట్ తో పాటు దుమ్ముగూడెం చెర్ల నుండి వచ్చిన పలువురు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు...

కోయ భాష, సంస్కృతి సంప్రదాయాలకు ప్రాచుర్యం కల్పించాలి

- ప్రాచీన గోండి-కోయ భాషా పదాల మూలాలను గుర్తించాలి
- ఐదు రాష్ట్రాల గోండి-కోయ నిఘంటువు వర్క్ షాప్ లో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం టౌన్ , అక్టోబరు 2 (డీ డీ 9 వార్త)

కోయ భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. ప్రాచీన కాలం నాటి గోండికోయ భాషా పదాలు, అక్షరాలు, మూలాలను గుర్తించి భాషను ప్రామాణికీకరించేందుకు అన్ని ప్రాంతాల ఆదివాసీ ప్రతినిధులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం భద్రాచలం గిరిజన భవన్ లో నిర్వహించిన గోండికోయ నిఘంటువు వర్క్ షాప్ లో ఐటీడీఏ పీవో బి.రాహుల్ తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. గిరిజన భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన గోండికోయ గోత్రాల జెండాకు పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. అనంతరం ఆదివాసీ మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాంతాలు వేరైనా ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, భాషా విధానంలో అనేక సారూప్యతలు ఉన్నాయన్నారు. ప్రాంతాలను బట్టి భాషలో పదాల ఉచ్చారణ మారినా వాటి అర్థాల్లో సామీప్యత ఉంటుందని పేర్కొన్నారు. గోండికోయ భాషా ప్రామాణికీకరణ కోసం గతంలో హైదరాబాద్ లో వర్క్ షాప్ నిర్వహించి కేంద్రానికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు.

దేశంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న గోండి కోయ గిరిజన తెగల మధ్య భాషా పరంగా ఉన్న మూలాలను గుర్తించి ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాచీన భాషా పదాలు, అక్షరాలు, మూలాలను పరిశోధించి భాషకు ప్రత్యేక గుర్తింపు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఐటీడీఏ పీవో బి.రాహుల్ మాట్లాడుతూ ఆదివాసీల భాష, సంస్కృతులకు సరైన గుర్తింపు, గౌరవం లభించకపోవడం వల్ల అవి అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. మధ్య భారతదేశంలో విస్తరించి ఉన్న గోండ్ కోయ సమాజానికి చెందిన ప్రతినిధులు కలిసి భాషను ప్రామాణికీకరించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భాషా, సంస్కృతుల పరిరక్షణ చారిత్రక అవసరమని పేర్కొన్నారు. కోయ భాషను పరిరక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ మాతృభాషలో మాట్లాడటంతో పాటు పిల్లలకు కోయ భాషను నేర్పించాలని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని పీవో పిలుపునిచ్చారు. ఆదివాసీ భాషా సంస్కృతుల పరిరక్షణకు భద్రాచలం ఐటీడీఏ ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. కోయ భాషలో ప్రాథమిక విద్యకు కోయ భారతి, కోయ వాచకాల వినియోగం, ఆదివాసీ దినోత్సవాల నిర్వహణ, గిరిజన మ్యూజియం పునరుద్ధరణ, కోయ భాషా దినోత్సవం నిర్వహణ, కోయ రేల పాటలను ఆల్బమ్ గా రూపొందించడం, గతంలో కోయ భాషా వర్క్ షాప్ నిర్వహించడం వంటి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. కోయ ఇలవేల్పుల పురాణ కథలను గ్రంథస్తం చేయడం, ప్రస్తుతం రెండోసారి కోయ భాషా వర్క్ షాప్ కు ఆతిథ్యం ఇవ్వడం భాషా సంస్కృతి పరిరక్షణలో ఐటీడీఏ నిబద్ధతకు నిదర్శనమన్నారు. అనంతరం ఆదివాసీ చిన్నారులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ , సర్పంచ్ పూనెం కృష్ణదొర, ఏటీడీవో రాధమ్మ, రిటైర్డ్ ఏసీఎంవో రమణయ్య, గోండి కోయ వర్క్ షాప్ కన్వీనర్ నెహ్రూ, తొమ్మిది రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు, పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.



భారతీయులందరినీ ఒక తాటిపై నడిపిన మహోన్నత వ్యక్తి పూజ్య బాపూజీ మహాత్మా గాంధీ

- భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ

భద్రాచలం టౌన్ , అక్టోబరు 2 (డీ డీ 9 వార్త)

ఐకమత్యమే మహాబలం అహింస పరమో ధర్మః అని శాంతి సామరస్యంతో, సత్యం, అహింస, శాంతి మార్గాల్లో భారతీయులందరినీ కలిసి మెలిసి ఉండి అందరిని ఒక తాటిపై నడిపి హింసతో కాకుండా శాంతి సహనంతో బ్రిటిష్ వారిని ఎదిరించి మన దేశాన్ని చేజెక్కించుకున్న మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అన్నారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా సిబ్బంది సమక్షంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ 1930 సంవత్సరంలో పూర్ణ స్వరాజ్యం సాధనలో భాగంగా బ్రిటిష్ వారి పునాదులు కదిలించేందుకు ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించడంతో ఆంగ్లేయులు దిగిరాక తప్పలేదని, అదేవిధంగా ఆయన 1893లో దక్షిణాఫ్రికాలో అల్పసంఖ్యాకుల పట్ల తీవ్ర వివక్ష సాగుతున్న తరుణంలో అణిచివేతను ఎదుర్కొనేందుకు సత్యాగ్రహం అని ఆయుధాన్ని రూపొందించారని, వానా టాల్, కాంగ్రెస్ పార్టీ స్థాపించుకొని తన వాదనలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలలో స్ఫూర్తినింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఏ వో భగవాన్ రెడ్డి కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

భద్రాచలం టౌన్ , అక్టోబరు 2 (డీ డీ 9 వార్త)

టీఎన్జీవోస్ భవన్ లో మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవోస్ అధ్యక్షుడు డెక్క సింహరావు, కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో గాంధీజీ, శాస్త్రిజీల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో, దేశ నిర్మాణంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి కీలక పాత్ర పోషించిన మహనీయులని అన్నారు. ఇద్దరు మహానేతల జన్మదినం ఒకే రోజు అక్టోబర్ 2న రావడం విశేషమన్నారు. దేశవ్యాప్తంగా వారి జయంతిని ఘనంగా నిర్వహిస్తూ, వారి సేవలను స్మరించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు గాంధీ రామేశ్వర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



సర్వమత ప్రార్థనలతో గాంధీ జయంతి

- స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం
- గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

పెద్దపల్లి బ్యూరో, అక్టోబరు 02 (డీడీ9 వార్త):



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్-సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆర్జీ-1 ఏరియా ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖనిలోని బెడన్ పవన్ పార్కులో సర్వమత ప్రార్థనలు నిర్వహించి, అనంతరం చౌరస్తాలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ విద్యానికేతన్, సెయింట్ ఫాల్స్ హైస్కూల్, గుడ్ మార్నింగ్ హైస్కూల్, జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 50 మంది స్కౌట్స్, గైడ్స్ పాల్గొన్నారు.
వారితో పాటు స్కౌట్ మాస్టర్లు, గైడ్స్ కెప్టెన్లు విజయ, నీలిమ, లక్ష్మీకుమారి, జి.కుమార్, సతీష్, పి.కుమార్, రాజేశం, డి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిజామాబాద్ లో నిరసన ర్యాలీ
- అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్

నిజామాబాద్ జిల్లా, అక్టోబర్ 02(డీడీ9 వార్త) :



మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లాలో జర్నలిస్టులు తమ పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం గళమెత్తారు. టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి గాంధీ చౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి జర్నలిస్టుల ప్రతినిధులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మీడియా కమిషన్, వేజ్ బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు, ఉచిత హెల్త్ కార్డులు మరియు ఉచిత ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరారు. అలాగే ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించడంతో పాటు 60 ఏళ్లు నిండిన సీనియర్ జర్నలిస్టులకు పింఛన్ పథకాన్ని వర్తింపజేయాలని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కొరకు స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేసి, రాష్ట్రపతికి కూడా నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డ్‌ల సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పత్రికల ప్రతినిధులు పాల్గొన్నారు.

బోథ్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

అదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: అక్టోబర్ 02: (డిడి 9 వార్త న్యూస్):

ఈరోజు బోథ్ మండల కేంద్రంలోని 9వ వార్డులో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన 9 వార్డ్ మెంబర్ రూప ప్రవీణ్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శిఎలుక రాజు రాయిపల్లి రమాకాంత్ కత్తురి శ్రీకాంత్ కత్తురి రాజ్ విట్టల్ జటాల రవి కత్తురి వంశీ రాయి పెళ్లి మధుకర్ రావుల సుభాష్ . కత్తురి శ్యాంసుందర్ జటాల శ్రీధర్ రాజుమరియు తదితరులు పాల్గొన్నారు







రామగుండం పోలీసుల క్రీడా సత్తా

- **తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో 7 పతకాలు**
- **ఒక రజతం.. ఆరు కాంస్యాలు.. క్రీడాకారులకు సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందనలు**

పెద్దపల్లి బ్యూరో, అక్టోబరు 02 (డీడీ9 వార్త):

5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026లో రామగుండం పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులు సత్తా చాటారు. హైదరాబాద్‌లోని ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు నిర్వహించిన క్లస్టర్-సి పోటీల్లో కాళేశ్వరం జోన్-1 తరఫున పాల్గొన్న రామగుండం పోలీస్ క్రీడాకారులు ఒక రజతం, ఆరు కాంస్యాలతో మొత్తం ఏడు పతకాలు సాధించారు. కమిషనరేట్ తరఫున మొత్తం 17 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. టేబుల్ టెన్నిస్ విభాగంలో ఐదు కాంస్య పతకాలు, బ్యాడ్మింటన్‌లో ఒక రజతం, ఒక కాంస్య పతకం సాధించారు.

టేబుల్ టెన్నిస్‌లో 50+ మిక్స్‌డ్ డబుల్స్‌లో ఏసీపీ ప్రతాప్-డబ్ల్యూపీసీ ఎం.వనిత, 40+ సింగిల్స్‌లో పీసీ ఎం.ఉదయ్ కిరణ్, ఓపెన్ ఉమెన్స్ డబుల్స్‌లో డబ్ల్యూపీసీ కె.విజయ-కె.దీప, 40+ ఉమెన్స్ డబుల్స్‌లో డబ్ల్యూపీసీ ఎం.వనిత-కె.విజయ, 40+ మిక్స్‌డ్ డబుల్స్‌లో పీసీ డి.రాజేందర్-డబ్ల్యూపీసీ ఎం.వనిత జోడీలు కాంస్య పతకాలు సాధించారు.బ్యాడ్మింటన్ ఓపెన్ సింగిల్స్‌లో కె.సురేష్ రజత పతకం, ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో కె.సురేష్-కె.విజయ జోడీ కాంస్య పతకం సాధించారు.

క్రీడాకారులకు సీపీ అభినందనలు

ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ క్రీడాకారులను శాలువాలతో సత్కరించి అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. పోలీసు విధుల్లో ఉండే ఒత్తిడిని అధిగమించడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న అధికారులు, సిబ్బందిని శాఖ తరఫున ప్రోత్సహిస్తూ అవసరమైన సహకారం అందిస్తామని సీపీ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు మల్లేశం, శేఖర్, రమేష్, సీసీ సందీప్, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, సభ్యుడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

- **గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సేవా సంకల్ప అభియాన్**
- **అనంతరం బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం**

పెద్దపల్లి బ్యూరో, అక్టోబరు 02 (డీడీ9 వార్త):

మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బేట కమలాకర్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ప్రధాన కూడలిలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలు కప్పి సత్కరించారు. ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఆమె అభినందించారు.

సంధ్యారాణి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, లాల్‌బహదూర్ శాస్త్రి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి నిత్య బాధ్యతగా మారాలని సూచించారు.

అనంతరం బీజేపీ శ్రేణులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిశుభ్రతను పాటించాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ తోట కుమారస్వామి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ, లేబర్ సెల్ జిల్లా కన్వీనర్ తడగొండ నర్సయ్య, సిలివేరి అంజి, ఓర్సు రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా మీడియా ఇన్‌చార్జి గోషిక రమేష్, నాయకులు జుల విజయ్, బూత్ అధ్యక్షుడు పల్లికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా ఇచ్చిన కేసీఆర్ చిత్రపటానికి..
పాలాభిషేకం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు.

మణుగూరు. అక్టోబర్ 2(డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నటువంటి BRS పార్టీ కార్యాలయాల నందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు.

కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా..

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు సహాయం అందించి, ప్రతి పెళ్లయిన ఆడబిడ్డకు మేనమామ వలె నిలిచిన మాజీ సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ కేసీఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పించి,ఒక కుటుంబానికి పెద్దకొడుకై, ఒక ఆడబిడ్డకి మేన మామ అయ్యి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెళ్లి అయిన ప్రతి ఆడ బిడ్డకు 50 వేల రూపాయలు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ద్వారా అందజేసి, మరొకసారి సహృదయంతో 50,000 ఉన్న కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మొత్తాన్ని 10,0116/_ రూపాయలకు పెంచి ప్రతి ఒక్క కుటుంబానికి అండగా నిలిచిన కేసీఆర్ చిత్రపటానికి, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు అమలు చేసి 12 ఏళ్లు కావడంతో పాలాభిషేకం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాలు మెరుగుపరచాలి

- **ప్రైవేట్ ఆసుపత్రుల ఫీజులు, పరీక్షల పేరుతో సామాన్యులపై భారం**
- **ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్య సదుపాయాలు కల్పించాలి**



పెద్దపల్లి బ్యూరో, అక్టోబరు 02 (డీడీ9 వార్త):

తెలంగాణలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫీజులు, వివిధ వైద్య పరీక్షల పేరుతో సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో వసూళ్లపై తాను ప్రస్తావించిన అంశాలకు ఆరోగ్యశాఖ మంత్రి కూడా స్పందించారని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను ప్రజలు ఎక్కువగా వినియోగించుకోవాలని మంత్రి సూచించారని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సదుపాయాల కొరతపై ఇటీవల వెలువడిన వార్తలు ఆందోళన కలిగించాయని అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు అవసరమైన స్ట్రెచర్లు, సెలైన్ స్టాండ్లు వంటి కనీస సదుపాయాలు కూడా తగిన స్థాయిలో అందుబాటులో లేవని వార్తల్లో పేర్కొన్నారని తెలిపారు. అలాగే యూరాలజీ, న్యూరాలజీ వంటి కీలక విభాగాల్లో అవసరమైన పరికరాల కొరత కారణంగా కొన్ని శస్త్రచికిత్సలు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఆసుపత్రి భవనంలో పెచ్చులూడే పరిస్థితులపై కూడా రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాల కొరత కారణంగా కొందరు సామాన్యులు అప్పులు చేసి అయినా ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వైద్య సేవల ఖర్చులు మరింత భారంగా మారుతున్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్య పరికరాలు, సిబ్బంది, రోగులకు అవసరమైన కనీస సదుపాయాలను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు విశ్వాసం పెరిగేలా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

గాంధీజీ ఆశయాలను కొనసాగించాలి

- **మత సామరస్యాన్ని కాపాడాలి.. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలి**
- **ఎస్ఐఆర్ ప్రక్రియపై సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం విమర్శలు**


పెద్దపల్లి బ్యూరో, అక్టోబరు 02 (డీడీ9 వార్త):

మహాత్మా గాంధీజీ చూపిన అహింసా మార్గం, మత సామరస్యం, ప్రజాస్వామ్య విలువలను ప్రజలు కొనసాగించాలని సీపీఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం గోదావరిఖని చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కనకరాజుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ అహింసా మార్గంలో పోరాడి ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశంలోని అన్ని మతాల మధ్య సౌభ్రాతృత్వాన్ని పెంపొందించి మత సామరస్యాన్ని కాపాడేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సదానందం విమర్శలు చేశారు. ఈ ప్రక్రియ పేరుతో పెద్ద సంఖ్యలో ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, క్రైస్తవులు, మైనారిటీల ఓట్ల విషయంలో అన్యాయం జరగకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని, ఓటర్ల హక్కులను పరిరక్షించాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి అనర్హుల తొలగింపులు జరిగినా వాటిపై అభ్యంతరాలు, పరిశీలనకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సీపీఐ కార్పొరేటర్ సూర్య, నాయకులు తొడుపునూరి రమేష్‌కుమార్, శనిగరపు చంద్రశేఖర్, కరీం, పడాల కనకరాజు, సిరిసిల్ల మల్లేష్, నూకల మొండి, జగన్, జగదీశ్వర్, సిర్ర మైసయ్య, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



గుడిసెలోన బడి.. పక్కభవనం కోసం హీరో సంజోష్ కృషి..

సెప్టెంబర్ 02 డిడి9 వార్త వెంకటాపురం.

వెంకటాపురం మండలం మొట్లగూడెం గ్రామంలో గుడిసెలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయించేందుకు హీరో సంజోష్ ప్రత్యేక చొరవ చూపారు. గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలతో కలిసి ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవ్ IASను కలిసి పాఠశాలకు నూతన భవనం అవసరాన్ని వివరించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, DEO సిద్ధార్థ రెడ్డి నుంచి వివరాలు తీసుకుని నిర్మాణ పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అక్టోబర్ లేదా నవంబర్‌లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి భవనం అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నిస్తామని DEO హామీ ఇచ్చారు.


అలాగే సంజూష్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని హీరో సంజోష్ తెలిపారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. విద్యార్థులు కోరిన బీరువా, ఫ్యాన్, ట్యూబ్‌లైట్లను స్పాన్సర్ చేశారు. విద్యార్థుల చదువుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హీరో సంజోష్ హామీ ఇచ్చారు. గుడిసెలో కొనసాగుతున్న పాఠశాలకు నూతన భవనం కోసం హీరో సంజోష్ చేస్తున్న కృషిపై గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



ఏజెన్సీ గడ్డ నుంచి జాతీయస్థాయి అవార్డు దాక..!

- **వెంకటాపురం వాసి చంద్రకళకు అరుదైన గౌరవం..**
- **రైతుల చేతుల మీదుగా త్రివర్ణ పతాక ఆవిష్కరణ దృశ్యానికి జాతీయ పురస్కారం..**
- **ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా ఘన సత్కారం...**

అక్టోబర్ 2:డిడి9 వార్త వెంకటాపురం.



మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం నుంచి జాతీయస్థాయి వేదికపై ఓ అరుదైన ఛాయాచిత్రం ప్రత్యేక గుర్తింపు సాధించింది. వెంకటాపురం వాసి శ్రీరాముల సదాశివప్రసాద్ చంద్రకళ తీసిన ఛాయాచిత్రానికి "భారతీయ వారసత్వము మరియు దేశభక్తి పురస్కారం" లభించింది. దీంతో వెంకటాపురం పేరు జాతీయస్థాయిలో మరోసారి మారుమోగింది.


ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటీ & కల్చర్ కమిషన్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు ఆధ్వర్యంలో (PAI) సహకారంతో నిర్వహించిన జాతీయస్థాయి ఛాయాచిత్ర పోటీలో చంద్రకళ తీసిన చిత్రం విజేతగా నిలిచింది.

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 15న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు తీసిన ఛాయాచిత్రాలకు మాత్రమే పోటీలో పాల్గొనే అవకాశం కల్పించారు. దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఛాయాచిత్రాలు పోటీపడిన ఈ పోటీలో చంద్రకళ తీసిన చిత్రం జాతీయస్థాయి గుర్తింపును సాధించింది.

పచ్చని వరి పొలంలో రైతులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అపూర్వ దృశ్యాన్ని చంద్రకళ తన కెమెరాలో అద్భుతంగా బంధించారు. పచ్చని పంట పొలం, రైతు, త్రివర్ణ పతాకం, దేశభక్తి భావనలను ఒకే ఫ్రేమ్‌లో ఆవిష్కరించిన ఈ ఛాయాచిత్రం "జై జవాన్ - జై కిసాన్" స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతిభకు ప్రాంతంతో సంబంధం లేదని, మారుమూల ప్రాంతాల నుంచి కూడా జాతీయస్థాయిలో సత్తా చాటవచ్చని చంద్రకళ తన విజయంతో నిరూపించారు. గతంలో కూడా రాష్ట్రస్థాయి ఛాయాచిత్ర పోటీల్లో అనేక బహుమతులు సాధించి తన ప్రతిభను చాటుకున్న ఆయనకు తాజాగా జాతీయస్థాయి పురస్కారం లభించడం వెంకటాపురం ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

అక్టోబర్ 2న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో ముఖ్య అతిథి ప్రొఫెసర్ కె. గంగాధరరావు, విశిష్ట అతిథులు దొక్కా మాణిక్య వరప్రసాద్, ఆర్. మల్లికార్జునరావు, అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం. సురేష్ కుమార్, గౌరవ అతిథులు ప్రొఫెసర్ ఆర్. శివరామ ప్రసాద్, ప్రొఫెసర్ జి. సింహాచలం తదితరుల చేతుల మీదుగా చంద్రకళ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు.

చంద్రకళకు జాతీయస్థాయిలో పురస్కారం లభించడంతో వెంకటాపురం ప్రాంత ప్రజలు, కళాభిమానులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.



పేదల అభ్యున్నతే గాంధీజీకి నిజమైన నివాళి

- **బలహీన వర్గాలను సమాన స్థాయికి తీసుకురావాలి**
- **గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని యువత సమాజ సేవలో ముందుకు సాగాలి**
- **ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలి: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

శాయంపేట, అక్టోబర్ 2, డి డి 9వార్త




బలహీన వర్గాలను సమాజంలో సమాన స్థాయికి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని గురువారం శాయంపేట మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ చూపిన సత్యం,అహింస, సేవా మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలు,బలహీన వర్గాలు, అణగారిన ప్రజల అభ్యున్నతికి కృషి చేయడం గాంధీజీ కలలుగన్న సమాజ నిర్మాణానికి బాటలు వేస్తుందని అన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన పోరాటం,ప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్య సాధన వైపు నడిపించిన తీరు దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఎలాంటి హింసకు తావులేకుండా సత్యాగ్రహం,అహింసా మార్గాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన గాంధీజీ స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని, సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి యువత ముందుకు వచ్చి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.గాంధీజీతో పాటు జవహర్‌లాల్ నెహ్రూ తదితర స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజాస్వామ్య విలువలు,సామాజిక సమానత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చల్ల చక్రపాణి,చిట్టిరెడ్డి,జంగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువత,స్థానిక ప్రజలు పాల్గొని మహాత్మా గాంధీజీకి నివాళులర్పించారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి9 వార్త న్యూస్)

మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సోదరభావం మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు ఏలేటి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీలు పండరి, జహీర్, నాయకులు రాథోడ్ సురేందర్, సాబ్లే సంతోష్ సింగ్, భోజన్న, సాగర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, రవి గౌడ్, బొంతుకుల శ్రీను, సాబోద్దిన్ తదితరులు పాల్గొన్నారు





గాంధీజీ ఆశయాలే యువతకు మార్గదర్శకం

- సత్యం, అహింస, సేవా భావాలను జీవితంలో ఆచరించాలి
- దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత యువతదే
- ప్రముఖ విద్యావేత్త కళ్లెపు సమ్మయ్య పిలుపు

శాయంపేట, అక్టోబర్ 2, డి డి 9వార్త



మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస,సేవా మార్గాలను ఆదర్శంగా తీసుకుని యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామం లోని ప్రముఖ విద్యావేత్త కళ్లెపు సమ్మయ్య పిలుపునిచ్చారు.గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ..మహాత్మా గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప సందేశమని అన్నారు.స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ ప్రజలను ఏకం చేసి అహింసా మార్గంలో ఉద్యమాన్ని నడిపించిన తీరు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. గాంధీజీకి స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని,ప్రతి పేదవాడి జీవితంలో వెలుగు నిండినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సాధించినట్లని ఆయన ఆశయాలు తెలియజేస్తాయని అన్నారు.

యువత ఆలోచనల్లో మార్పు రావాలి...

నేటి యువత విద్యతో పాటు నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని కళ్లెపు సమ్మయ్య సూచించారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి యువత ముందుండాలని,ఇతరుల కష్టాలను అర్థం చేసుకుని సేవా భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత విజయంతో పాటు సమాజ అభ్యున్నతిని కూడా లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు.మహాత్మా గాంధీజీ చూపిన సత్యం,అహింస, క్రమశిక్షణ, స్వచ్ఛత,నిరాడంబర జీవన విధానం నేటి తరానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సోషల్ మీడియా ప్రభావంలో కొట్టుకుపోకుండా సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని యువతకు సూచించారు.

విద్యతో పాటు విలువలు నేర్పాలి...

విద్యార్థులను కేవలం ఉద్యోగాల కోసం కాకుండా బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల పై ఉందని అన్నారు.విద్య మనిషికి జ్ఞానాన్ని అందించడంతో పాటు మంచితనం,మానవత్వం,సమాజ సేవా దృక్పథాన్ని పెంపొందించాలని సూచించారు.ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన విద్యావేత్తగా..యువత తమ లక్ష్యాలను ఉన్నతంగా పెట్టుకుని కష్టపడి చదవాలని,సాధించిన జ్ఞానాన్ని సమాజ ప్రయోజనానికి ఉపయోగించాలని ఆయన పిలుపునిచ్చారు.“గాంధీజీని కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాదు..ఆయన ఆశయాలను మన జీవితాల్లో ఆచరించడమే ఆయనకు నిజమైన నివాళి” అని పేర్కొన్నారు.యువతలో సేవా భావం,దేశభక్తి, మానవత్వం పెంపొందితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆకాంక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- అమీర్‌నగర్ సర్పంచ్ నీలవేణి

నిజామాబాద్ , అక్టోబర్ 2 (డీడీ9 వార్త)

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అమీర్‌నగర్ సర్పంచ్ దాసరి నీలవేణి దశరథ్ అన్నారు. కమ్మర్‌పల్లి మండలం అమీర్‌నగర్ గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దాసరి నీలవేణి దశరథ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ మహిళల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి గ్రామంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని,నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని మహిళలకు సూచించారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యలను మహిళలు సర్పంచ్ నీలవేణి దృష్టికి తీసుకువచ్చారు. ఇందిరమ్మ కాలనీలో మురుగు కాలువల నిర్మాణం, వీధిలైట్ల ఏర్పాటు వంటి సమస్యలను పాలకవర్గ సభ్యులతో చర్చించి త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఏ సమస్య ఎదురైనా ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు పాలకవర్గం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నీటిని వృథా చేయబోమని గ్రామ మహిళలు ప్రతిజ్ఞ చేశారు. గ్రామ సభకు మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసినందుకు సర్పంచ్ గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నరసయ్య, ప్రసాద్, జ్యోతి, గ్రామ కార్యదర్శి సంధ్యారాణి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించాలి

- సర్పంచ్ నలిమెల గంగారెడ్డి

నిజామాబాద్ , అక్టోబర్ 2 (డీడీ9 వార్త):

భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ప్రస్తుత తరమే నీటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని హాసకొత్తూరు గ్రామ సర్పంచ్ నలిమెల గంగారెడ్డి సూచించారు. కమ్మర్‌పల్లి మండలం హాసకొత్తూరు గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నలిమెల గంగారెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, ఉపాధి హామీ పనులపై చర్చించారు. సర్పంచ్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు నీటిని అందించాలంటే ప్రస్తుతం వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, వ్యవసాయ భూముల్లో ఫామ్ పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా జాబ్ కార్డులు లేకపోతే గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎక్కువగా చేపట్టి కూలీలు సద్వినియోగం చేసుకుంటే గ్రామానికి సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీల వంటి అభివృద్ధి పనులకు నిధులు సమకూరే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి కుటుంబం ఉపాధి హామీ పనుల్లో భాగస్వాములై గ్రామ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్, పంచాయతీ కార్యదర్శి నల్ల గంటి నరసయ్య, హెల్త్ డిపార్ట్‌మెంట్ సత్యనారాయణ, వార్డు సభ్యులు కుందేటి శ్రీనివాస్, కనుక నరసయ్య, జుంభారత్ అశోక్, కల్లెడ రాణి, కుందేటి పుష్ప, కల్లెడ కాశవ్వ, చెరుకు జమున, పసుల గంగు, ఏఎన్ఎంలు సుజాత, మమత, ఆశా కార్యకర్తలు లావణ్య, కల్పన, హేమలత, అంగన్‌వాడీ కార్యకర్తలు సయమ్మ, అంజనీదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, సీఏలు వీణ, సాగరిక, రమ్య, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు దాష రాజేశ్వర్, పడాల మల్లేష్, కల్లెడ గంగాధర్, కల్లెడ ముత్తెన్న, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గుడుంబా కోరల్లో మంగపేట మండలం!

- కమలాపురం.. తిమ్మంపేట.. రాజుపేట అడ్డాలుగా అక్రమ దందా?
- గ్రామీణ ప్రాంతాల్లో కలకలం.. కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

మంగపేట,అక్టోబర్02డీడీ9 వార్త

మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో గుడుంబా తయారీ, అక్రమ విక్రయాలపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా కమలాపురం, తిమ్మంపేట, రాజుపేట గ్రామాలను కేంద్రాలుగా చేసుకుని గుడుంబా తయారీ, తరలింపు, విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

ఇళ్ల మధ్యే తయారీ.. గ్రామాల్లోకి సరఫరా?

స్థానికుల ఆరోపణల ప్రకారం.. గ్రామాలకు సమీపంలోని నిర్మానుష్య ప్రాంతాలు, పొలాలు, తోటలను ఉపయోగించుకుని గుడుంబా తయారీ సాగుతోందని చెబుతున్నారు. అక్కడి నుంచి మండలంలోని వివిధ గ్రామాలకు అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ ఆరోపణలు అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది. ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాస్తవ పరిస్థితిని వెలుగులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

యువత, పేద కుటుంబాలపై ప్రభావం

అక్రమ మద్యం అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో మద్యం వినియోగం పెరిగి కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై ప్రభావం పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం వల్ల కుటుంబ కలహాలు, అప్పుల భారం, ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

తెలంగాణ ఎక్సైజ్ శాఖ అధికారికంగా ఇలిసిట్ డిస్టిలేషన్, గుడుంబా తయారీ, నిల్వ, సరఫరాను నియంత్రించడం తన బాధ్యతల్లో భాగంగా పేర్కొంది.

ఎక్సైజ్ అధికారులకు ప్రజల ప్రశ్నలు


* గుడుంబా తయారీ జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న ప్రాంతాలపై నిఘా ఉందా?
* కమలాపురం, తిమ్మంపేట, రాజుపేటల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారా?
* అక్రమంగా తయారు చేస్తున్న వారికి ముడిసరుకు ఎలా చేరుతోంది?
* ఇతర గ్రామాలకు గుడుంబా ఎలా తరలుతోంది?
* గతంలో నమోదైన కేసులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

“గుడుంబా దందాకు అడ్డుకట్ట వేయాలి”

మంగపేట మండలంలో గుడుంబా తయారీ, విక్రయాలు నిజంగా జరుగుతున్నాయా అనే అంశంపై ఎక్సైజ్ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి, అక్రమ కార్యకలాపాలు గుర్తిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కేవలం అప్పుడప్పుడు దాడులు నిర్వహించడం కాకుండా కమలాపురం-తిమ్మంపేట-రాజుపేటతో పాటు మండలంలోని అనుమానిత ప్రాంతాలపై నిరంతర నిఘా పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. గుడుంబా తయారీకి పాల్పడుతున్న వారితో పాటు అక్రమ సరఫరా, విక్రయాలకు పాల్పడుతున్న నెట్‌వర్క్‌ను గుర్తించి అడ్డుకోవాలని కోరుతున్నారు.











గుడుంబా రహిత మంగపేట మండలంగా తీర్చిదిద్దేందుకు ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

చంపేస్తా అంటూ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి బెదిరింపులు..!?

- మా భూమినే కబ్జా చేసి రహదారి పనులు చేస్తున్నారంటూ ఆరోపణ
- 20 గుంటల భూమిని ఆక్రమించారంటూ బాధితురాలు లక్ష్మి ఆరోపణ
- శ్రీనివాసరెడ్డితో తమ కుటుంబానికి ప్రాణభయం ఉందంటూ ఆవేదన
- పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు

శాయంపేట,అక్టోబర్ 2, డి డి 9వార్త

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం గ్రామంలో భూ వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.తమకు హక్కులు ఉన్న భూమిలో ఎలాంటి అనుమతులు,హక్కు పత్రాలు లేకుండానే పోలేపల్లి శ్రీనివాసరెడ్డి రహదారి నిర్మాణం కోసం మట్టి పోస్తున్నారని కర్రు లక్ష్మి ఆరోపించారు.భూమి హద్దులు తేలకముందే పనులు చేపడుతున్నారని,దీనిపై ప్రశ్నించిన తమను చంపేస్తానని బెదిరిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మీడియాతో కర్రు లక్ష్మి మాట్లాడుతూ కొత్తగట్టు సింగారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 110, 111, 112, 113లో తమ కుటుంబానికి మొత్తం 11 ఎకరాల 23 గుంటల భూమి ఉందని తెలిపారు.అందులో కొంత భూమిని కుమారుడికి, మరికొంత కుమార్తెకు పట్టా చేసినట్లు పేర్కొన్నారు.సుమారు 40 ఏళ్లుగా తమ వద్ద భూమికి సంబంధించిన హక్కు పత్రాలు ఉన్నాయని తెలిపారు.అయితే పోలేపల్లి శ్రీనివాసరెడ్డి తమ భూమిపై ఎలాంటి హక్కు పత్రాలు లేకుండానే సుమారు 20 గుంటల మేర ఆక్రమించి,తనకు అనుకూలంగా రహదారి నిర్మాణం కోసం మట్టి పోస్తున్నారని లక్ష్మి ఆరోపించారు.తమ భూమిలోకి వచ్చి పనులు చేపట్టడాన్ని అడ్డుకున్నా పట్టించుకోవడం లేదని,అధికారికంగా భూమి హద్దులు నిర్ధారించకుండానే రహదారి పనులు చేపట్టడం వల్ల తమకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

‘చంపేస్తా’ అంటూ బెదిరింపులు..!?

భూమి విషయంలో ప్రశ్నించినందుకు పోలేపల్లి శ్రీనివాసరెడ్డి తనతో గొడవకు దిగుతున్నారని, తన కుమార్తె,అల్లుడు కిషన్‌ను చంపేస్తానంటూ బెదిరిస్తున్నారని లక్ష్మి ఆరోపించారు.ఈ పరిణామాలతో తాను,తన కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నామని బోరున విలపించారు.తమకు ఏదైనా జరిగితే అందుకు బాధ్యులు ఎవరో అధికారులు గుర్తించాలని కోరారు. ఇప్పటికే ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు లక్ష్మి తెలిపారు.తమ కుటుంబానికి రక్షణ కల్పించడంతో పాటు, బెదిరింపులపై సమగ్రంగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. భూమి వివాదాన్ని కూడా అధికారులు నిష్పక్షపాతంగా పరిశీలించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

హద్దులు తేలకుండానే రహదారి పనులా..?

తమ భూమికి సంబంధించిన వివరాలు రెవెన్యూ,ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదై ఉన్నాయని లక్ష్మి తెలిపారు. పాత,ప్రస్తుత రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి సర్వే నంబర్ల వారీగా భూమిని కొలిచి హద్దులను అధికారికంగా నిర్ధారించాలని కోరారు.రహదారి వెళ్లే మార్గం ఎక్కడి నుంచి ఉండాలి,దానికి ఎంత భూమి అవసరం,ఆ భూమి ఎవరి ఆధీనంలో ఉంది అనే అంశాలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. గతంలోనూ ఈ భూమిపై వివాదం తలెత్తిందని ,ఈ విషయమై పలుమార్లు రెవెన్యూ అధికారులను ఆశ్రయించినట్లు ఆమె తెలిపారు. అయినప్పటికీ సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించకముందే రహదారి పనులు చేపట్టడం పట్ల ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు.

సర్వే పూర్తయ్యే వరకు పనులు నిలిపివేయాలి....

భూమి హక్కులు,హద్దులు,రహదారి వెళ్లే మార్గం,వినియోగించే భూమి విస్తీర్ణంపై అధికారికంగా స్పష్టత వచ్చే వరకు నిర్మాణ పనులు నిలిపివేయాలని లక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఆర్డీవో,తహసీల్దార్ తదితర రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అధికారులు వెంటనే స్పందించి పాత రికార్డులను పరిశీలించి,క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు.సర్వే అనంతరం వాస్తవ హక్కుదారులు ఎవరో,భూమి హద్దులు ఎక్కడివరకు ఉన్నాయో తేల్చి,వివాదానికి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. అప్పటి వరకు రహదారి నిర్మాణ పనులను నిలిపివేసి తమ భూమికి ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని బాధితురాలు లక్ష్మి కోరారు.



ఉప్పూర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నిజామాబాద్, అక్టోబర్ 2 (డీడీ 9 వార్త):

కమ్మర్‌పల్లి మండలం ఉప్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జాతిపిత స్ఫూర్తితో సత్యం, అహింసా మార్గాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలు సమాజానికి నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. గ్రామంలో పరిశుభ్రత, సామాజిక ఐక్యత, అభివృద్ధికి ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సౌందర్య, ఏఈఓ రమేష్, ఏఎన్ఎం అరుణ, వార్డు సభ్యులు దాసరి రాకేష్, అవ్వారి సురేష్, ఆరపేట అంజిత్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ నరేశ్, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల వీఓలు, ఓబీలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ ఆశయాలే గ్రామాభివృద్ధికి బాట

- బషీరాబాద్‌లో మహాత్మునికి ఘన నివాళులు

నిజామాబాద్, అక్టోబర్ 2 (డీడీ 9 వార్త):

కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గాంధీ విగ్రహానికి సర్పంచ్ జమున మహేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్ముడు పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. సర్పంచ్ జమున మహేష్ మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, పరిశుభ్రత వంటి విలువలను ప్రజలు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. గాంధీజీ సిద్ధాంతాలను భావితరాలకు చేరవేస్తూ గ్రామంలో స్వచ్ఛత, సామాజిక ఐక్యత, అభివృద్ధి కోసం ప్రజలంతా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్, వార్డు సభ్యులు రమేష్, రాజు, శేఖర్, లావణ్య, శ్రీనివాస్, లక్ష్మి, రవి, నిఖిత, విశాల్, చిలివేరి లక్ష్మి, భారతి, పురుషోత్తం, సీసీ పిర్యా నాయక్, పోస్టుమెన్ ప్రకాష్, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డీఏల ఆమోదంపై టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన హర్షం

నిజామాబాద్ జిల్లా, అక్టోబర్ 02(డీడీ9 వార్త) :

రాష్ట్రంలోని ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన కరువు భత్యంలలో రెండింటి విడుదలకు మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం పట్ల టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలకు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్ నాశెట్టి, జిల్లా కార్యదర్శి శేఖర్ నేతికుంట ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించినందుకు ప్రభుత్వానికి పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు డీఏల విడుదల దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అనుకూల నిర్ణయం వెలువడేలా శ్రమించిన రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డిలకు జిల్లా ఉద్యోగ వర్గాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగుల హక్కుల సాధనలో నిరంతరం శ్రమిస్తున్న టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఎమ్. హుస్సేనీ (ముజీబ్)ల కృషిని కొనియాడారు. ఉద్యోగ సంఘాల జేఏసీకి ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రెండు డీఏలను ప్రకటించి మాట నిలబెట్టుకుందని, ఇదే రీతిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న మిగిలిన సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా పీఆర్సీ నివేదికను తక్షణమే తెప్పించుకుని 51 శాతం ఫిట్‌మెంట్‌తో నూతన పేస్కేళ్లను అమలు చేయాలని కోరారు. ఇంకా బకాయి ఉన్న మిగతా డీఏలను సైతం విడుదల చేయడంతో పాటు, సుదీర్ఘకాలంగా బకాయిపడ్డ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు స్వాంతన చేకూర్చేలా అన్ని రకాల బిల్లులను మంజూరు చేయాలని విన్నవించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగుల హెల్త్ కార్డుల అమలులో క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సాంకేతిక, ఇతర సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడని ఆర్థికేతర సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఆశాభావం వ్యక్తం చేశారు.





భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించాలి

- **సర్పంచ్ నలిమెల గంగారెడ్డి**


నిజామాబాద్, అక్టోబర్ 2 (డీడీ9 వార్త):

భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ప్రస్తుత తరమే నీటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని హసకొత్తూరు గ్రామ సర్పంచ్ నలిమెల గంగారెడ్డి సూచించారు. కమ్మర్‌పల్లి మండలం హసకొత్తూరు గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నలిమెల గంగారెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, ఉపాధి హామీ పనులపై చర్చించారు. సర్పంచ్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు నీటిని అందించాలంటే ప్రస్తుతం వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, వ్యవసాయ భూముల్లో ఫామ్ పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా జాబ్ కార్డులు లేకపోతే గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎక్కువగా చేపట్టి కూలీలు సద్వినియోగం చేసుకుంటే గ్రామానికి సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీల వంటి అభివృద్ధి పనులకు నిధులు సమకూరే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి కుటుంబం ఉపాధి హామీ పనుల్లో భాగస్వాములై గ్రామ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్, పంచాయతీ కార్యదర్శి నల్లగంటి నరసయ్య, హెల్త్ డిపార్ట్‌మెంట్ సత్యనారాయణ, వార్డు సభ్యులు కుందేటి శ్రీనివాస్, కనుక నరసయ్య, జుంభారత్ అశోక్, కల్లెడ రాణి, కుందేటి పుష్ప, కల్లెడ కాశవ్వ, చెరుకు జమున, పసుల గంగు, ఏఎన్ఎంలు సుజాత, మమత, ఆశా కార్యకర్తలు లావణ్య, కల్పన, హేమలత, అంగన్‌వాడీ కార్యకర్తలు సయమ్మ, అంజనీదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, సీఏలు వీణ, సాగరిక, రమ్య, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు దాష రాజేశ్వర్, పడాల మల్లేష్, కల్లెడ గంగాధర్, కల్లెడ ముత్తెన్న, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'బుస్స ఆంజనేయులు ప్యానెల్'ను గెలిపించండి: రెడ్ క్రాస్ చైర్మన్ పిలుపు

నిజామాబాద్ జిల్లా, అక్టోబర్ 02(డీడీ9 వార్త) :

సేవకు మారుపేరుగా నిలిచిన 'బుస్స ఆంజనేయులు ప్యానెల్'ను రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో ఘనంగా గెలిపించాలని సొసైటీ ప్రస్తుత చైర్మన్ బుస్స ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ లోని కేర్ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల నాలుగో తేదీ ఆదివారం నాడు జరగనున్న రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో తమ ప్యానెల్ తరపున మొత్తం 14 మంది పోటీ పడుతున్నట్లు తెలిపారు. తమ ప్యానెల్ సభ్యులందరూ గత పది పదిహేనేళ్లుగా రెడ్ క్రాస్ ద్వారా ఎటువంటి స్వార్థం లేకుండా నిరంతరం సమాజ సేవలో తరిస్తున్నారని పేర్కొన్నారు. అర్ధరాత్రి అపరాత్రి అని తేడా లేకుండా అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ఘనత తమ సభ్యులకే దక్కుతుందని చెప్పారు. రెడ్ క్రాస్ సేవలు కేవలం రక్తదానానికే పరిమితం కాకుండా థలసేమియా వార్డు, వృద్ధాశ్రమం, డే కేర్ సెంటర్లతో పాటు పలు విద్యార్థి హాస్టళ్లలో ఉచితంగా బ్లాంకెట్లు పంపిణీ చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలను గత పదేళ్లలో విజయవంతంగా నిర్వహించామని వివరించారు. సమాజ సేవనే ఊపిరిగా భావిస్తూ రెడ్ క్రాస్‌తో ప్రత్యేక రక్తసంబంధం ఏర్పరచుకున్నతమ ప్యానెల్ సభ్యులను గెలిపించి మరొకసారి ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. మొత్తం 14 మంది అభ్యర్థులనూ గెలిపిస్తేనే తమ ప్యానెల్ అభ్యర్థి చైర్మన్ స్థానాన్ని అధిష్టించి సంస్థను మరింత ప్రగతి పథంలో నడిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్యానెల్ తరపున బరిలో ఉన్న ఎ. రవీందర్, బి. ఆంజనేయులు, బచ్చబోయిన గంగ కిషన్, బైరి విజయసాగర్, డి. వెంకటేశం, డొల్ల రాజేశ్వర్ రెడ్డి, గున్నల వెంకటేష్ గౌడ్, కరిపే రవీందర్, కుల్కర్ణి రమేష్ బాబు, ఎం. శ్రీనివాస్, ఎన్. కృష్ణ, నీరడి వెంకటేశ్వర్లు, సైదు రమేష్, సుధాకర్ నరాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నరాల సుధాకర్, కరిపే రవీందర్, రమేష్ బాబు, నీరడి వెంకటేశ్వర్లు, బొబ్బిలి కిరణ్, సందేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



మహిళా రక్షణలో షీ టీమ్ సాటిలేని సేవలు

- **సీపీ సాయిచైతన్య**

నిజామాబాద్ జిల్లా, అక్టోబర్ 02(డీడీ9 వార్త) :

సమాజంలో మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ నిజామాబాద్ జిల్లా షీ టీమ్స్ రక్షణ కవచంలా నిలుస్తున్నాయని జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య వ్యాఖ్యానించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు షీ టీమ్ బృందాలు నమోదు చేసిన విజయాలు, సేవా దృక్పథంపై ఆయన శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఆపదలో ఉన్న ప్రతి మహిళకూ నేనున్నా నంటూ అభయమిస్తూ, వేధింపుల రాయుళ్ల ఆటకట్టిస్తుండటంతో జిల్లాలోని అతివల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపైందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది తొమ్మిది నెలల వ్యవధిలోనే ఆకతాయిల ప్రవర్తనపై నిరంతర కంట్రోల్ ఉంచుతూ, నేరుగా వేధింపులకు పాల్పడిన 154 మందిపై చట్టపరమైన కేసులు నమోదు చేసినట్లు సీపీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు వేధింపులు లేని వాతావరణాన్ని సృష్టించడమే తమ ప్రధాన ధ్యేయమని చెప్పారు. ముఖ్యంగా సాయంత్రం, రాత్రి వేళల్లో మహిళల రద్దీ ఎక్కువగా ఉండే షాపింగ్ మాల్స్, పార్కులు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో షీ టీమ్ బృందాలు సివిల్ దుస్తుల్లో సంచరిస్తూ నిఘా వేస్తున్నాయని చెప్పారు. ఈ క్రమంలో 1,027 హాట్‌స్పాట్లలో మెరుపు తనిఖీలు చేపట్టి, 161 ఈవెట్టీ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. బాధితులకు తక్షణ న్యాయం అందించే క్రమంలో 61 వేర్వేరు ఘటనల్లో కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా సమస్యలకు పరిష్కారం చూపినట్లు పేర్కొన్నారు. రక్షణ చర్యలకే పరిమితం కాకుండా ముందస్తు అవగాహన కల్పించడంలోనూ షీ టీమ్స్ ముందంజలో ఉన్నాయని సీపీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లో 416 చైతన్య కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ప్రధానంగా 59 గ్రామాల్లో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేసి బాల్యవివాహాలు, సైబర్ క్రైమ్స్, సోషల్ మీడియా ద్వారా ఎదురయ్యే ముప్పులు, చిన్నారుల భద్రతకు సంబంధించిన గుడ్ టచ్‌బ్యాడ్ టచ్‌లపై వివరంగా చైతన్యపరిచామన్నారు. హెల్ప్‌లైన్ ద్వారా అందిన 62 ఫోన్ కాల్స్‌పై తక్షణమే స్పందించి బాధితుల ముఖాల్లో నవ్వులు పూయించామని తెలిపారు. రానున్న దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలు, విద్యార్థినులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చే అవకాశం ఉన్నందున, వారి భద్రత కోసం ప్రత్యేక షీ టీమ్ బృందాలను రంగంలోకి దించుతున్నామని స్పష్టం చేశారు. ఆకతాయిలు ఎవరైనా మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర సమయాల్లో లేదా వేధింపులు ఎదురైనప్పుడు మహిళలు భయపడకుండా నిజామాబాద్ షీ టీమ్స్ హెల్ప్‌లైన్ నంబర్ 8712659795కు కాల్ చేసి పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సీపీ కోరారు.



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి..

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: అక్టోబర్ 02: (డిడి 9 వార్త న్యూస్):

సోనాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాజుల పోతున్న మాట్లాడుతూ శాంతి,సత్య గ్రహాలు, అహింస వారి మార్గాలన్నారు. మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాజుల పోతన్న, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునేశ్వర్ సోమన్న, జుంగల భోజన్న, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ మహిమూద్, ప్రధాన కార్యదర్శి లు సుదర్శన్, రాందాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత్ రావు పాటిల్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడర్ల శ్రీనివాస్, సోనాల పట్టణ అధ్యక్షులు కసిరే పోతున్న,నాయకులు పరశురాం, శివ, కాకాజీ ,చంద్రకాంత్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడికి సన్మానం

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: అక్టోబర్ 02: (డిడి 9 వార్త న్యూస్):

కాంగ్రెస్ పార్టీ సోనాల మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడార్ల శ్రీనివాస్ కు ఘన సన్మానం. సోనాల మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాడార్ల శ్రీనివాస్ కు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల పోతన్న, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె మహిమూద్, టౌన్ ప్రెసిడెంట్ కసిరి పోతున్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జుంగాల భోజన్న, పోర్క్స్ మెంబర్ అమృతరావ్, సుదర్శన్, భువనేశ్వర్, రామ కాంత్, రామచందర్, లాలూ రామ్, జాకు మాజీ సర్పంచ్లు రాందాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బిజెపి మండల కమిటీల ఎన్నిక

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం:అక్టోబర్ 02 (డిడి 9 వార్త న్యూస్):

సోనాల మండలంలో బిజెపి మండల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. సోనాల మండల బీసీ మోర్చా అధ్యక్షుడిగా కేసిరే పోతన్న, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులుగా జాదవ్ గులాబ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గా వగమరే అశోక్ , పట్టణ అధ్యక్షులు గా బాశెట్టి రమేష్, జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి ముస్తాపూర్ అశోక్ మరియు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి జీవీ రమణ బిజెపి మండల అధ్యక్షుడు బోరే రవీందర్ నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది.



గాంధేయ మార్గం ఆదర్శం, అనుసరణీయం: మేయర్ ఉమారాణి

నిజామాబాద్ జిల్లా, అక్టోబర్ 02(డీడీ9 వార్త) :



మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింసలతో కూడిన గాంధేయ మార్గం నేటి సమాజానికి ఎంతో ఆదర్శమని, ప్రతీ ఒక్కరూ ఆయన బాటలోనే నడవాలని నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమారాణి పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి 157వ వేడుకలను పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక గాంధీచౌక్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి నగర మేయర్ తో పాటు అదనపు కలెక్టర్ భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్ముడు చూపిన మార్గం ప్రపంచానికే దిశా నిర్దేశం చేసిందన్నారు. అదేవిధంగా దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నగరంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శాస్త్రి గారు దేశానికి అందించిన సేవలను, ఆయన నిరాడంబర జీవితాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. మహనీయులు చూపిన మార్గంలో పయనిస్తూ దేశాభ్యున్నతికి, సమాజ హితానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అధికారులు, వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు, నగర ప్రముఖులు, పురజనులు పాల్గొని నాయకులకు నివాళులర్పించారు.

ఉదారతను చాటుకున్న పాఠశాల విద్యార్థులు

అదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: అక్టోబర్ 2: (డిడి 9 వార్త న్యూస్):

విద్యార్థులలో పాఠశాల దశ నుండే సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే లక్ష్యంతో యూ టర్న్ ప్లే అండ్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం చేపడుతున్న యూ టర్న్ స్మార్ట్ లీడర్ పోగ్రాం క్రింద కైండ్ ఇండియా లో భాగంగా బోథ్ మండలంలోని యూ టర్న్ ప్లే అండ్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు తమ ఉదారతను చాటుకున్నారు. పేద పిల్లలకు, నిరుపేద కుటుంబాలకు కావాల్సిన నిత్యావసర వస్తువులను వారి వారి కుటుంబాల నుండి సేకరించారు. వస్తువులతో పాటు ఆర్థిక సహాయంను అందించారు. విద్యార్థులు సేకరించిన వస్తువులతో పాటు వారు అందించిన ఆర్థిక సహాయంతో మరి కొన్ని నిత్యావసర సరుకులను కొనుగోలు చేసి శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలో ఉన్న శిశు గృహ లో ఉన్న చిన్నారులకు కావలసిన వస్తువులను కొనుగోలు చేసి శిశు గృహ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం బంగారు గూడ లో గల పలువురు పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూ టర్న్ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

- **ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**
- **అంకాపూర్‌లో బీజేపీ కిసాన్ మోర్చా సైకిల్ ర్యాలీకి ఘన స్వాగతం**

నిజామాబాద్ జిల్లా, అక్టోబర్ 02(డీడీ9 వార్త) :

రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలో అన్నదాతల హక్కుల సాధన కోసం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ ర్యాలీ శుక్రవారం ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా అంకాపూర్ వద్ద సైకిల్ ర్యాలీకి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో పాటు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతాంగం పంటలకు గిట్టుబాటు ధర దక్కక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, ఇతర నిత్యావసర సాగు సౌకర్యాలను ప్రభుత్వం వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడంలోనూ, రైతులకు మద్దతుగా నిలవడంలోనూ ప్రభుత్వ యంత్రాంగం వేగంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తమ పోరాటం కొనసాగుతుందని, ఈ సైకిల్ ర్యాలీ ద్వారా నిరసన గళాన్ని మరింత వినిపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు, ప్రజాప్రతినిధులు, బీజేపీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



గాంధేయ మార్గం ప్రగతికి సోపానం అదనపు డీసీపీ శుభం ప్రకాష్

నిజామాబాద్ జిల్లా, అక్టోబర్ 02(డీడీ9 వార్త) :



మహాత్మా గాంధీ అనుసరించిన అహింస, సత్యాగ్రహ మార్గాలు సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని నిజామాబాద్ అదనపు డీసీపీ ఎన్.శుభం ప్రకాష్ అన్నారు. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అదనపు డీసీపీ మాట్లాడుతూ... కుల, మత, లింగ విభేదాలు లేకుండా మనుషులంతా సర్వ సమానులేనని బోధించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ (ఏఆర్) కృష్ణ, ఆఫీస్ సూపరింటెండెంట్లు శంకర్, వనమాల, జగతి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, కమిషనరేట్ సిబ్బందితో పాటు సి.సి.ఆర్.బి, సి.ఎస్.బి, ఐ.టి కోర్, కంట్రోల్ రూమ్, సెంట్రల్ కాంప్లెంట్ సెల్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500204. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.